
Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శనివారం, జనవరి 25, 2025 | సంపుటి - 20 | సంచిక 116 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



విలేకరులు కావలెను
అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును
రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
వివరాలకు సంప్రదించండి 6305584064

## ట్రంప్ దూకుడుపై తొలిదెబ్బ

### సియాటిల్ ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం

### జన్మతః పౌరసత్వం రద్దును అడ్డుకున్న కోర్టు

2

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడిగా ఇటీవలే ప్రమాణం స్వీకారం చేసిన డొనాల్డ్ ట్రంప్ నిర్ణయానికి తొలిదెబ్బ తగిలింది. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా వచ్చే పౌరసత్వ హక్కు ను ట్రంప్ రద్దు చేసిన విషయం తెలిసిందే. దీనిపై అమెరికాలో సియాటిల్ ఫెడరల్ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రద్దు ఆదేశాలను న్యాయమూర్తి అడ్డుకున్నారు. ఆ ఆదేశాలను తాత్కా లికంగా నిలిపివేశారు. ట్రంప్ నిర్ణయం రాజ్యంగ విరుద్ధమని పేర్కొన్నారు. జనవరి 20న యూఎస్ అధ్యక్షుడిగా ప్రమాణం స్వీకారం చేసిన వెంటనే ట్రంప్ పలు కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.



## ఆధ్యాత్మిక పర్యాటకంగా భారత్

### మహాకుంభమేళాపై విదేశీయుల ఆసక్తి

### భారీగా తరలి రావడంతో పెరిగిన ఆదాయం

ప్రయాగ్‌రాజ్ : 144 ఏళ్ల తర్వాత ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభ మేళాకు ప్రపంచ నలుమూలల నుంచి పర్యాటకులు తరలి వస్తున్నారు. దీంతో విదేశీ టూరిజంలో గణనీయమైన పెరుగుదల కనిపించింది. ముఖ్యంగా బారత్ లో జరిగే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అమెరికా, యూకే వంటి దేశాల నుంచి పర్యాటకులు పోటెత్తుతున్నారు. దీంతో భారత్ ఆధ్యాత్మిక పర్యాటకానికి కేంద్రంగా మారుతుందన్న సూచనలు కనిపిస్తున్నాయి..ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళకు దేశంలోనే కాకుండా ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న మహా కుంభమేళా.. ప్రపంచంలోని అతిపెద్ద మతపరమైన కార్యక్రమాల్లో ఒకటి. 42 మిలియన్ల మంది యాత్రికులు కుంభ్ మేళాకు వస్తారని అంచనా. 144 ఏళ్లకు ఒకసారి జరిగే ఈ కార్యక్రమం దేశీయ, అంతర్జాతీయ సందర్శకులకు, భక్తులకు బాగా కనెక్ట్ అయ్యింది. దీంతో జా, జఐ వంటి దేశాల నుంచి కూడా ఆధ్యాత్మిక 2లో

## జామ్‌నగర్‌లో అతిపెద్ద డేటా సెటర్ ?

### రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ యోచన

2

ముంబై : దావోస్ సదస్సులో పలు దిగ్గజ కంపెనీలో భారత్‌లో డేటా సెంటర్‌ల ఏర్పాటుకు ఒప్పందాలు చేసుకున్నాయి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద డేటా సంటర్లకు ఒప్పందాలు జరిగాయి. ఇదే సమయంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను భారత్‌లో నిర్మించాలని చూస్తున్నారు.

## కేంద్రమంత్రి పర్యటనలో పొంగులేటి ఆగ్రహం

### కలెక్టర్, ఎస్పీల తీరుపై మండిపడ్డ మంత్రి



కరీంనగర్ : కేంద్రమంత్రి పర్యటనలో అధికారుల తీరుపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కరీంనగర్ మండిపడ్డారు. కలెక్టర్ ,ఎస్పీ ఎక్కడ అంటూ ప్రశ్నించారు. మహిళా కలెక్టర్ అని కూడా చూడకుండా.. ఆమెను కేంద్ర మంత్రుల ముందు అవమానించేలా మాట్లాడారు. కామన్ సెన్స్ ఉందా లేదా అంటూ కలెక్టర్ పమేలా సత్పతిపై నోరు పారేసుకున్నారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. దీంతో కలెక్టర్ అవమానంగా ఫీలై, కార్యక్రమం ముగిసే వరకూ ముభావంగా ఉన్నారు. రీంనగర్‌లో కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్, హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ శుక్రవారం ఉదయం పర్యటించారు.

మిగతా 2లో



## సిఎం రేవంత్ రెడ్డికి ఘనంగా స్వాగతం

### ఎయిర్‌పోర్టులో స్వాగతించిన దానం, మల్‌రెడ్డి తదితరులు



హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. దుబాయ్ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చారు. విమానాశ్రయం వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికాయి. ఎమ్మెల్యే దానం నాగేందర్, ఇతర కాంగ్రెస్ నేతలు పుష్పగుచ్ఛం అందించి స్వాగతించారు. మల్‌రెడ్డి రంగారెడ్డి, వెంకటరమణారెడ్డి తదితరులు కూడా స్వాగతం పలికారు. 2లో

## గత పదేళ్లలో బిఆర్ఎస్ చేసిందేమీ లేదు

### అప్పులకుప్పకు వడ్డీలు కట్టలేక పోతున్నాం

### దావోస్‌లో తెలంగాణకు భారీగా పెట్టుబడులు

### పటాన్‌చెరు కాంగ్రెస్ వ్యవహారంపై విచారణ

### మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్



**భారాస గత పదేళ్లలో రాష్టాకి చేసిందేమీ లేదని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. భారాస ప్రభుత్వం తెచ్చిన పెట్టుబడులూ పెద్దగా ఏమీ లేవని చెప్పారు. ప్రతిపక్షాలు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'దావోస్‌లో ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లడం వల్లే పెట్టుబడిదారులకు నమ్మకం కుదిరింది.**

హైదరాబాద్ : తెలంగాణ పెవిలియన్ రద్దీగా మారింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ముందు కొచ్చాయి. మమ్మల్ని విమర్శించే ప్రతిపక్షాలు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. ప్రజలను మభ్య పెట్టడం.. ఆచరణ సాధ్యంకాని హామీ లివ్వడమే భారాస పని. గత ప్రభుత్వ పాలనతో నెలకు రూ.ఆరున్నర వేల కోట్ల వడ్డీ కడుతున్నాం. మంచి పనులు జరుగుతున్నప్పుడు ప్రశంసించడం నేర్చుకోండి. తాజాగా రాష్ట్రానికి రానున్న పెట్టుబడులతో 50వేల నుంచి 75 వేల ఉద్యోగాలు లభించే అవకాశముంది' అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఏ పార్టీ వాళ్ళు అని తాము చూడడం లేదని.. పెద్దవాళ్ళకి పథకాలు ఇస్తున్నామని వెల్లడించారు. 2లో

## తెలంగాణ డీఎంఈగా డాక్టర్ ఎ.నరేంద్రకుమార్

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



2

హైదరాబాద్ : తెలంగాణ వైద్య విద్యా సంచాలకుడిగా (డీఎంఈ)గా డాక్టర్ ఎ.నరేంద్ర కుమార్ నియమితులయ్యారు. 2014 నుంచి ఇప్పటివరకు ఇంఛార్జి డీఎంఈలే ఉండగా.. రాష్ట్రంలో తొలి రెగ్యులర్ డీఎంఈగా ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ ఉత్తర్వులు జారీ చేశారు.



## పేదల కోసం పరితపించిన కర్పూరీ ఠాకూర్

### జయంతి వేడుకల్లో మంత్రి కిషన్ రెడ్డి

**భారతరత్న కర్పూరి ఠాకూర్.. పేదల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కర్పూరి ఠాకూర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద కిషన్ రెడ్డి, పార్టీ శ్రేణులు నివాళులు అర్పించారు. తర్వాత బీజేపీ-2025 డైరీని కిషన్ రెడ్డి ఆవిష్కరించారు.**

హైదరాబాద్ : అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో కర్పూరి ఠాకూర్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నా మన్నారు. సోషలిస్టు నాయకుడిగా విద్యార్థి దశలోనే కర్పూరి అనేక పోరాటాలకు రూపకల్పన చేశారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ బడుగు, బలహీన వర్గాల కోసం జీవితాన్ని అంకితం చేశారని చెప్పారు. బిహార్‌కు విద్యాశాఖ మంత్రిగా, రెండుసార్లు ముఖ్యమంత్రిగా సేవలు అందించారని.. అప్పట్లోనే విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.దేశ వ్యాప్తంగా భాజపా అధ్వర్యంలో కర్పూరి ఠాకూర్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. విద్యార్థి దశలోనే ఆయన అనేక పోరాటాలకు రూపకల్పన చేశారు. ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాల కోసం ఆయన జీవితాన్ని అంకితం చేశారు. బిహార్ రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రిగా సేవలు అందించిన ఆయన.. అప్పట్లోనే విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. ఓబీసీల అభ్యున్నతి కోసం కర్పూరి ఠాకూర్ విశేషమైన సేవలు అందించారు. పార్టీలకు అతీతంగా జన నాయకుడిగా కర్పూరి ఠాకూర్ పేరు తెచ్చుకున్నారు' అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## పసిడి ధరలు మరింత పైపైకి

### 83వేలు దాటిన పదిగ్రాముల బంగారం ధర



2

న్యూఢిల్లీ : బంగారం ధర మరోమారు అందనంతంగా అమాంతంగా మరింత పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో దీనికి భారీగా డిమాండ్ ఏర్పడింది. దీంతో దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల పసిడి ధర రూ.83 వేలు దాటింది. ఈ మార్కు దాటడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

## రజాకార్ మూవీని తప్పకుండా చూడాలి

### తెలంగాణ కథను వీక్షించాలన్న మంత్రి బండి



2

కరీంనగర్ : తెలంగాణ సాయిధ పోరాటంలో అమరులైన యోధుల కథతో తెరకెక్కిన చిత్రం రజాకార్. అప్పటి రజాకర్ల దురాగతాలను అణచివేసి హైదరాబాద్‌ను ఇండియాలో విలీనం చేసేందుకు పటేల్ చేసిన ప్రయత్నాలను ఈ మూవీలో చూపించారు. గతేడాది మార్చి 15న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా పర్వాలేదనిపించింది. అదే సమయంలో ఈ సినిమా ఎన్నో వివాదాలు ఎదుర్కొంది. కొన్ని రాజకీయ పార్టీలు రజకార్ సినిమాకు

## ట్రంప్ దూకుడుపై తొలిదెబ్బ

పారిస్ ఒప్పందంతో పాటు డబ్ల్యూహెచ్‌వో నుంచి వైదొలగడం, ప్రభుత్వ ఉద్యోగుల ఇంటి నుంచి పని విధానాన్ని రద్దు చేయడం, ప్రభుత్వ నియామకాలపై నిషేధం, క్యాపిటల్ హిల్‌పై దాడిచేసిన వారికి క్షమాభిక్ష పెట్టడం, వలస వచ్చిన వారి పిల్లలకు జన్మతః వచ్చే పౌరసత్వ రద్దు నిర్ణయం ఉన్నాయి. దీంతో ట్రంప్ నిర్ణయంపై డెమొక్రాట్ల నేతృత్వంలోని వాషింగ్టన్, అరిజోనా, ఇల్లినాయిస్, ఒరేగాన్ రాష్ట్రాలు కోర్టును సియాటిల్ ఫెడరల్ కోర్టును ఆశ్రయించాయి. అమెరికా రాజ్యాంగం 14వ సవరణ ప్రకారం.. పౌరసత్వ చట్టం నిబంధనలకు ట్రంప్ ఆదేశాలు వ్యతిరేకమని వాదించాయి. అమెరికాలో పుట్టిన ఎవరికైనా పౌరసత్వం లభిస్తుందని న్యాయవాదులు వాదించారు. దీంతో సియాటిల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ జాన్ కాఫ్నర్.. జన్మతః పౌరసత్వ రద్దు కార్యనిర్వాహక ఆదేశాలను తాత్కాలికంగా నిలుపుదల వేస్తూ తీర్పు ఇచ్చారు. ఇక పౌరసత్వ రద్దుకు సంబంధించి ఇప్పటికే 22 రాష్ట్రాలు, పలు పౌరసంఘాలు కోర్టుల్లో పలు దావాలు వేశాయి.

## జామ్‌నగర్‌లో అతిపెద్ద డేటా సెటర్ ?

గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో దీన్ని ఏర్పాటు చేయాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే నిజమైతే ఇదో పెద్ద విప్లవాత్మక అడుగుగా భావించాలి. దీని కోసం ఎన్విడియా నుంచి అధునాతన ఏఐ చిప్‌లను కొనుగోలు చేయనుంది. ఈ డేటా సెంటర్ మూడు గిగావాట్స్ సామర్థ్యంతో ఏర్పాటు కావచ్చని అంచనాలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా టెక్ దిగ్గజ సంస్థలైన మైక్రోసాఫ్ట్, అమెజాన్, గూగుల్.. ఏఐ సేవల కోసం డేటా సెంటర్ సామర్థ్యాలను విస్తరించాలని చూస్తున్నాయి. దీని కోసం భారీగా ఖర్చు చేస్తున్నాయి. తాజాగా ఓపెన్ ఏఐ, సాఫ్ట్ బ్యాంక్, ఒరాకిల్ సంయుక్తంగా ఓ భారీ కృత్రిమ మేధ ప్రాజెక్టుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. స్టార్‌గేట్ ప్రాజెక్ట్ కోసం 500 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టే ప్రణాళికలను కూడా ప్రకటించాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని అంబానీ చూస్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీని నిర్మాణ పనులు అనుకొన్నట్లే ముందుకు సాగితే ప్రస్తుతం ఈ విభాగంలో భారత్ సామర్థ్యాలు పెరుగుతాయి. దేశంలో మొత్తం సామర్థ్యం గిగావాట్ కంటే తక్కువే ఉంది. కొత్త ప్రాజెక్ట్‌తో ఇది మూడింతలు పెరగవచ్చు. ఇది దేశానికి ప్రధాన మైలురాయిగా మారుతుంది. భారత్‌లో కృత్రిమ మేధ కంప్యూటింగ్ మౌలిక వసతులతో పాటు ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్విడియా గతేడాది అక్టోబర్‌లో చర్చలు జరిపాయి. ఇందుకోసం భారీ స్థాయిలో పెట్టుబడులు పెడతామని స్పష్టం చేశాయి. భారత్‌లో ప్రతిఒక్కరికీ ఏఐని అందుబాటులోకి తీసుకురావడమే తన లక్ష్యమని అంబానీ నాడు తెలిపారు. ఇప్పటికే రిలయన్స్ చమురు శుద్ధి, పెట్రోకెమికల్ కార్యకలాపాలకు వేదికగా ఉన్న జామ్‌నగర్ తాజాగా పునరుత్పాదక ఇంధనం, ఏఐ రంగంలో కీలక పాత్ర పోషించనుంది.

## తెలంగాణ డీఎంఈగా డాక్టర్ ఎ.నరేంద్రకుమార్

డాక్టర్ నరేంద్ర కుమార్ ప్రస్తుతం ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపల్, అదనపు డీఎంఈగా కొనసాగుతున్నారు. ఉస్మానియా వైద్య కళాశాల, గాంధీ వైద్య కళాశాల, ఏపీ ఛాతీ ఆసుపత్రి, కాకతీయ వైద్య కళాశాల (వరంగల్)లో చిన్నపిల్లల సర్జన్‌గా, వైద్య బోధకుడిగా సేవలందించిన ఆయన.. 2001లో ఉస్మానియా వైద్య కళాశాల ప్రొఫెసర్‌గా, పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతిగా బాధ్యతలు చేపట్టారు. డీఎంఈగా నియమితులైన నరేంద్ర కుమార్‌కు తెలంగాణ ప్రభుత్వ వైద్యుల అసోసియేషన్ అభినందనలు తెలిపింది. ఆయన సారథ్యంలో తెలంగాణ వైద్య విద్య కొత్త శిఖరాలను చేరుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేసింది. 2021 డిసెంబర్‌లో డీఎంఈ అదనపు డైరెక్టర్‌గా పదోన్నతిపై వనపర్తి ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా నియమితులయ్యారు. ఆ తర్వాత 2024 మార్చి 14న ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, ఆ తర్వాత ఏర్పడిన తెలంగాణలో దాదాపు 31ఏళ్ల పాటు వైద్యరంగంలో విశేష సేవలందించిన నరేంద్ర కుమార్.. పలు అరుదైన శస్త్రచికిత్సలతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. 2022-23 ఏడాదికి గాను దక్షిణ భారత దేశంలోని అగ్రశ్రేణి వైద్యుల జాబితా (ఇండియా టుడే సర్వే)లోనూ ఆయనకు చోటు దక్కింది. ఈ గుర్తింపు సాధించిన ఏకైక తెలంగాణ ప్రభుత్వ వైద్యుడు ఆయనే కావడం విశేషం. 2022లో ఆయన తెలంగాణ సాంస్కృతిక శాఖ నుంచి ఎన్టీఆర్ జీవిత సాఫల్య పురస్కారం అందుకున్నారు. పలు సందర్భాల్లో తెలంగాణ ప్రభుత్వం నుంచి ప్రశంసా పత్రాలను సైతం స్వీకరించారు. 2023లో ఆయనకు ఐఏపీఎస్ (ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్ సర్జన్స్) ఓరియేషన్ పురస్కారం లభించింది. అలాగే, గతేడాది మార్చిలో రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా దుద్దిళ్ల శ్రీపాదరావు స్మారక పురస్కారాన్ని సైతం అందుకున్నారు.

## మీర్‌పేట్ మర్డర్ కేసులో మరింత లోతుగా విచారణ

### కాలిన స్థితిలో దొరికిన మాధవి వెంట్రుకలు
### ఇంట్లోనే కాల్చివేసినట్లు భావిస్తున్న పోలీసులు..
### డీఎన్ఏ పరీక్షల కోసం ల్యాబ్‌కు తరలింపు

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని మీర్‌పేట్ మహిళ మర్డర్ కేసులో సంచలన విషయాలు వెలుగుచూస్తున్నాయి. ఇప్పటికే పోలీసులు రెండుసార్లు సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేశారు. నిందితుడు గురుమూర్తి పోలీసులకు పొంతన లేని సమాధానాలు చెబుతున్నట్లు తెలుస్తోంది. గురువారం పిల్లల స్టేట్మెంట్‌ను రికార్డు చేశారు. సంక్రాంతికి ఊరెళ్లి వచ్చిన తర్వాత కూతురు అమ్మ ఎక్కడ అని అడిగితే తన తండ్రి మౌనంగా ఉండిపోయినట్లు చెబుతోంది. ఇంట్లో భరించలేని దుర్వాసన వచ్చిందని పోలీసులకు చెప్పినట్లు సమాచారం. అటు, గురుమూర్తి ఇంటిని పోలీసులు మరోసారి తనిఖీ చేశారు. గురుమూర్తి తన భార్య మాధవి శరీర భాగాలను ఇంట్లోనే కాల్చిన ఆనవాళ్లను గుర్తించారు. మాధవి హెయిర్ శాంపిల్స్ కాలిన స్థితిలో దొరికాయి. వీటికి డీఎన్ఏ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఆ నివేదిక ఆధారంగా నేర నిరూపణ సాధ్యమని భావిస్తున్నారు. ఇన్‌ఫ్రారెడ్ టెక్నాలజీ ద్వారా ఇంట్లో రక్తపు మరకలు గుర్తించారు. నిందితుడు గురుమూర్తి పూటకో మాట చెబుతూ పొంతన లేని సమాధానాలు చెప్తుండడంతో పోలీసులు షాక్ అవుతున్నారు. తన భార్యను తానే చంపినట్లు నేరం అంగీకరించిన నిందితుడు.. ఆ తర్వాత ఆధారాలు ఏమైనా ఉన్నాయా.? అంటూ పోలీసులనే ప్రశ్నించినట్లు తెలుస్తోంది. తాను కోర్టులో తేల్చుకుంటానంటూ వారికి సవాల్ చేసినట్లు సమాచారం. అటు, ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. చుట్టుపక్కల వారు కొందరు ఇళ్లకు తాళాలు వేసుకుని బంధువుల ఇళ్లకు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ప్రకాశం జిల్లా రాచర్ల మండలం జేపీ చెరువుకు చెందిన గురుమూర్తి ఈ నెల 15న భార్య వెంకటమాధవిని హత్య చేశాడు. వీరు రంగారెడ్డి జిల్లా మీర్ పేట్ పీఎస్ పరిధిలోని బాలాపూర్ మండలం జిల్లెలగూడ న్యూ వెంకటేశ్వర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. భార్యను చంపడానికి ముందే పిల్లలను పండగ సెలవులకు హైదరాబాద్‌లోనే ఉంటున్న తాతగారి ఇంటికి పంపేశాడు. సంక్రాంతి రోజున భార్యను హత్య చేసిన అనంతరం మటన్ నరికే కత్తితో మృతదేహాన్ని ముక్కలు చేశాడు. ఆ తర్వాత శరీర భాగాలను కుక్కర్ లో ఉడికించాడు. అనంతరం వాటిని రోకలితో దంచి పొడి చేశాడు. ఆ పొడిని జిల్లెలగూడ చెరువులో పడేశాడు. ఈ నెల 17న అత్తగారికి ఫోన్ చేసి భార్య కనిపించడం లేదని చెప్పాడు. కూతురు అదృశ్యంపై వారు ఈ నెల 18న పోలీసులకు ఫిర్యాదు చేయగా.. విచారించిన పోలీసులు భర్త గురుమూర్తిపై అనుమానంతో తమదైన శైలిలో విచారించగా అసలు నిందితుడని తేలింది. భార్యను చంపడానికి ముందు ఓ కుక్కను చంపి ముక్కలుగా నరికి ట్రయల్ వేసినట్లు పోలీస్ విచారణలో వెల్లడైంది. అయితే, తొలుత అనుమానంతోనే భార్యను హత్య చేసినట్లు భావించిన పోలీసులకు విచారణలో మరిన్ని విషయాలు తెలిశాయి. నిందితునికి మరో మహిళతో అక్రమ సంబంధం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అందుకే తన భార్యను చంపి ఉంటాడని భావిస్తున్నారు. గురుమూర్తి ఫోన్ చూసిన పోలీసులకు దీనిపై ఓ క్లారిటీ వచ్చింది.

# ఆధ్యాత్మిక పర్యాటకంగా భారత్



పర్యాటకుల సంఖ్య కూడా ఎన్నో రెట్లు పెరిగింది. వీరిలో మంది ప్రామాణికమైన, జీవితాన్ని మార్చే అనుభవాల కోసం అన్వేషిస్తున్నారు. సహస్రాబ్ది ఆధ్యాత్మిక యాత్రికులలో 66? మంది మహిళలు ఈ మార్పుకు నాయకత్వం వహిస్తున్నారు. సాంప్రదాయ పర్యాటక కార్యకలాపాల కంటే ఆధ్యాత్మిక, అర్థవంతమైన ఈవెంట్ల కోసం ఎక్కువ మంది యువత సెలవులను కేటాయిస్తున్నారు. ఆధ్యాత్మిక పర్యాటకంలో కనిపించిన ఈ కొత్త ట్రెండ్.. గ్రూప్ ట్రావెల్ పట్ల ఆసక్తిని పెంచుతోంది. సమూహ ఆధ్యాత్మిక అనుభవాల కోసం ఇన్‌బౌండ్ ప్రయాణం కోసం ఏకంగా అప్లికేషన్లు 35 శాతం పెరిగాయట. గ్రూప్ టూరిజంలో భాగంగా పర్యాటకులు పవిత్ర ప్రదేశాలను సందర్శించినప్పుడు.. అక్కడి ఆచారాలలో పాల్గొనేందుకు అసక్తి చూసుతున్నారు. ముఖ్యంగా భారత్ ఆధ్యాత్మిక పర్యాటకం గత కొన్నేళ్లుగా బాగా పుంజుకుంది. వారణాసి, రిషికేశ్ వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు ఈ జాబితాలో ముందున్నాయి. ఇక్కడకు ప్రతి యేట మిలియన్ల మంది విదేశీ పర్యాటకులు వస్తుంటారు. గంగానది పక్కన ధ్యానం చేయడానికి, సాయంత్రం హారతి చూడటానికి అమితాసక్తి కనబరుస్తున్నారు. ఆధ్యాత్మిక పర్యాటకం అభివృద్ధికి అధికారులు కూడా తీర్థయాత్రల చుట్టూ ఉన్న మౌలిక సదుపాయాలు, వసతిని అప్‌గ్రేడ్ చేశారు. ప్రపంచంలోని అన్ని ప్రాంతాల నుంచి ఆధ్యాత్మిక అన్వేషకులను స్వాగతించడానికి, మరిన్ని అనుభూతులను అందించడానికి భారత ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది. మహా కుంభ్ వంటి అరుదైన కార్యక్రమాలకు రికార్డు స్థాయిలో పర్యాటకులను ఆకర్షించడం, దాని ఆధ్యాత్మిక వారసత్వంపై పెరుగుతున్న ప్రపంచ ఆసక్తి వల్ల.. భారత్ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మారనుంది.

## గత పదేళ్లలో బిఆర్ఎస్ చేసిందేమీ లేదు

పెట్టుబడి పెట్టడానికి అనేక కంపెనీలు వస్తాయని.. అందులో మేఘా కృష్ణారెడ్డి కంపెనీ ఒకటన్నారు. పెట్టబడులపై ఎప్పుడంటే అప్పుడు చర్చకు సిద్ధం అంటూ మాజీ మంత్రి కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ సవాల్ విసిరారు. సీఎం దావోస్ పర్యటన తెలంగాణకు ధమాకా అన్నారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణలో ఒక చరిత్ర నెలకొందన్నారు. కాంగ్రెస్ ఉంటేనే పెట్టుబడులు వస్తాయని మరోసారి నిరూపితమైందని తెలిపారు. విదేశీ పెట్టుబడిదారులకు కాంగ్రెస్‌పై నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్ జవాబుదారీతనంపై పెట్టుబడిదారులకు నమ్మకం ఉందన్నారు. రైజింగ్ 2050 నినాదం గేమ్ చెంజర్‌గా మారిందన్నారు. తనకి తాను సుపర్ స్టార్‌గా చెప్పుకునే కేటీఆర్ పదేండ్లలో ఎన్ని పెట్టుబడులు తెచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్ల కాలంలో 27 వేల కోట్లు మాత్రమే పెట్టుబడులు తెచ్చారని అన్నారు. కేసీఆర్‌కు విజన్ లేకపోవడం వల్లే రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. ఇకపోతే కేసీఆర్ ఫోటోను పెట్టుకుంటా.. నాకు ఇష్టమైతేనే రేవంత్ రెడ్డి ఫోటో పెడతా ' అంటూ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సీరియస్ అయ్యారు. గూడెం మహిపాల్ రెడ్డి మాటలను తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై కమిటీ రిపోర్ట్ ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కొంత సమస్య ఉందని.. కమిటీ వేశామని.. కమిటీ అన్ని విషయాలపై అధ్యయనం చేస్తుందని పీసీసీ చీఫ్ చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారన్న అంశంపై కూడా కమిటీ అధ్యయనం చేస్తుందని చెప్పారు. పార్టీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గతంలో ఎమ్మెల్యేల ద్వారానే లబ్దిదారుల ఎంపిక జరిగిందని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలో పాత కొత్త ఇబ్బందులు ఉన్నాయన్నారు. అలాగే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడిన అంశాలను కూడా పరిశీలిస్తున్నామన్నారు. కమిటీ పరిశీలన తర్వాత సరైన నిర్ణయం తీసుకుంటామని పీసీసీ చీఫ్ వెల్లడించారు.

## పసిడి ధరలు మరింత పైపైకి

99.9 స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల పసిడి రూ.200 పెరిగి రూ.83,100కి చేరుకున్నట్లు ఆలిండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం కూడా రూ.200 పెరిగి రూ.82,700కి చేరినట్లు అసోసియేషన్ పేర్కొంది. అటు వెండి సైతం కిలోకు రూ.500 మేర పెరిగింది. క్రితం ట్రేడింగ్‌లో రూ.93,500గా ఉన్న వెండి కిలో తాజాగా రూ.94 వేల మార్కుకు చేరుకుంది. అంతర్జాతీయ విపణిలో బంగారం ఔన్సు 2780 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. వెండి 31.32 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన ట్రంప్ టారిఫ్‌ల విషయంలో ఎలా వ్యవహరిస్తారనే అంశంపై ఇంకా అనిశ్చితి కొనసాగుతోంది. ఎన్నికల వేళ ప్రపంచ ఆర్థికంపై ప్రభావం చూపేలా వ్యాఖ్యలు చేసిన ట్రంప్.. ఇతర అంశాల్లోనూ ముందు ఎలా వ్యవహరిస్తారనే దానిపైనా ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సురక్షిత పెట్టుబడి సాధనంగా పసిడిని భావిస్తుండడంతో దీనికి డిమాండ్ పెరుగుతోందని యాక్సిస్ సెక్యూరిటీస్‌లో రీసెర్చ్ అనలిస్ట్ దేవేయ గగలానీ అభిప్రాయపడ్డారు. కేంద్రం ప్రవేశపెట్టనున్న బ్జడెట్, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై తీసుకునే నిర్ణయాలు ముమ్మందు బులియన్ మార్కెట్లో బంగారం ధర గమనాన్ని నిర్దేశిరచనున్నాయని ఎల్‌కేపీ సెక్యూరిటీస్‌కు చెందిన అనలిస్ట్ జతిన్ త్రివేది పేర్కొన్నారు.

## రజాకార్ మూవీని తప్పకుండా చూడాలి

అనుకూలంగా మాట్లాడితే మరికొన్నిపొలిటికల్ పార్టీలు ఈ మూవీపై మండిపడ్డాయి. ఇలా ఎన్నో వివాదాలు ఎదుర్కొన్న రజాకార్ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. థియేటర్లలో విడుదలైన సుమారు 9 నెలల తర్వాత ఈ మూవీ ఓటీటీలోకి రావడం విశేషం. ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహా లో ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. ఈ నేపథ్యంలో రజాకార్ సినిమాపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశంసలు కురిపించారు. అందరూ తప్పకుండా ఈ సినిమాను చూడాలని కోరారు. 'కాలం దాచిన తెలంగాణ విముక్తి పోరాటాన్ని, మన తెలంగాణ పోరాట యోధుల చరిత్రను అత్యద్భుతంగా తెరకెక్కించిన సినిమా ఇది.రజాకార్ల దురాగతాలను ఎదురించడానికి ప్రజలే సాయుధులై కదన రంగం లో దిగిన యదార్థ కథ ఇది. చరిత్ర పుటల్లో దాగిన ఈ నెత్తురు జీవితాలను కళ్ళకు కట్టినట్లు చూపిన సినిమా రజాకార్. నిజాం హయాంలో జరిగిన మారణ హోమాన్ని, హిందువులపై జరిగిన దౌర్జన్యాలను, బలవంతపు మత మార్పిడులను అడ్డుకునేందుకు ప్రజలే సాయుధులై ఎలా పోరాటం చేశారో ఈ రజాకార్ సినిమాలో చూపించారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేటి తరానికి అందించాలనే ఉద్దేశంతో అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి, ఆర్థిక నష్టాలు ఎదురైనా భయపడకుండా గూడూరు నారాయణ రెడ్డి గారు నిర్మించిన గొప్ప సినిమా రజాకార్ సినిమా శుక్రవారం ఆహా లో ప్రసారమవుతోంది. ప్రతి ఒక్కరూ ఈ సినిమా చూడాలని కోరుతున్నా. ముఖ్యంగా ప్రతీ హిందువు తప్పకుండా ఈ మూవీ చూడాలని కోరుతున్నా' అని బండి సంజయ్ చెప్పుకొచ్చారు.

## మెగా కృష్ణారెడ్డి కోసం దావోస్ వెళ్లాలా?

### గోదావరి జలాలు తరలిస్తుంటే ఏం చేస్తున్నారు
### మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్ : మెగా కృష్ణారెడ్డి కంపెనీతో ఒప్పందానికి దావోస్ వెళ్ళాలా... అంటూ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు చురకలంటించారు. జూబ్లీహిల్స్‌లో రోడ్డుకు అటు వైపు సీఎం రేవంత్ రెడ్డి ఉంటారని.. ఇటు వైపు మెగా కృష్ణారెడ్డి ఉంటారని వివరించారు. దావోస్ టూర్‌కు సీఎం రేవంత్ రెడ్డి దారి ఖర్చులు వృధా చేశారని మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే హరీష్ రావు విలేకర్లతో మాట్లాడుతూ.. గోదావరి జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకి అన్యాయం జరుగుతుంటే.. రేవంత్ సర్కార్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ నిప్పులు చెరిగారు. ఏపీని ఆపడం చేతకాకుంటే.. అఖిల పక్షాన్ని తీసుకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు సూచించారు. ఈ వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి.. గురుదక్షిణ చెల్లించుకొంటున్నట్లు అనుమానం కలుగుతోందని హరీష్ రావు అభిప్రాయపడ్డారు. బనకచర్ల ద్వారా 200 టీఎంసీలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించుకు పోతుంటే.. రేవంత్ రెడ్డి మౌనంగా ఉండడం వెనుక కారణం ఏమిటని ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నదే నీళ్లు, నిధులు, నియామకాల కోసం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి విషయంలో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని హరీశ్‌రావు మండిపడ్డారు. గోదావరి నీళ్లను పెన్నాకు తీసుకెళ్లేందుకు ఏపీ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది అని హరీశ్‌రావు తెలిపారు. గోదావరి నీళ్లను ఏపీకి తీసుకెళ్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది..? బనకచర్ల ఆపాలని ఏపీకి కనీసం లేఖ కూడా రాయలేదు సీఎం రేవంత్ రెడ్డి. నాలుగు ప్రాజెక్టులకు నీళ్ల కేటాయింపులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాజెక్టులకు అనుమతుల సాధనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బనకచర్లకు నిధుల కోసం చంద్రబాబు కేంద్రానికి లేఖలు రాశారు. చంద్రబాబు లేఖపై కేంద్రంలో దస్త్రం కదులుతోంది. చంద్రబాబు నవంబర్‌లో లేఖ రాస్తే సీఎం రేవంత్ ఏం చేశారు..? బనకచర్లపై ఏపీ ముందుకెళ్తుంటే సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారు..? బనకచర్లతో తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుంది. బనకచర్లపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది అని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో సెక్షన్ 3ని సాధించిందే కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని హరీశ్‌రావు తెలిపారు. ఇప్పుడు సెక్షన్ 3పై ఏపీ సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఏపీ సుప్రీంకోర్టుకు వెళ్తే కనీసం కేవియట్ వేయరా..? ప్రభుత్వాన్ని అధికారులు సరిగ్గా మార్గదర్శకత్వం చేయట్లేదు. మంచి అడ్వకేట్లను పెట్టి సెక్షన్ 3 విషయంలో వాదించాలి కదా..? సాగునీటి మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి విఫలమయ్యారు. మేడిగడ్డను పండబెట్టారు.. పాలమూరును పక్కకు పెట్టారు. ఇప్పటికైనా నదీ జలాలపై రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి. అఖిలపక్షం వేస్తే సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఏపీ మాజీ సీఎస్ ఆదిత్యానాథ్‌ను సలహాదారుగా పెట్టుకున్నారు. ఆదిత్యనాథ్ విషయంలో రేవంత్ గురుదక్షిణ చెల్లించారేమో..? తుంగభద్రను గండికొట్టేందుకు ఏపీ, కర్ణాటక యత్నాలు చేస్తున్నాయి. ఏపీ, కర్ణాటక తుంగభద్రకు గండి కొడుతుంటే సీఎం ఏం చేస్తున్నారు..? 2017లో ఏపీ ఇలాంటి ప్రయత్నం చేస్తే గట్టిగా అడ్డుకున్నాం అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

## దేవాదాయశాఖ కమిషనర్ నియామకంపై పిటిషన్

### థర్డ్‌పార్టీ పిటిషన్‌పై హైకోర్టు అసంతృప్తి

అమరావతి : ఏపీ దేవాదాయ శాఖ కమిషనర్‌గా కె.రామచంద్రమోహన్ నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. థర్డ్ పార్టీ పిటిషన్ దాఖలు పట్ల న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. 'రామచంద్రమోహన్ పోస్టింగ్‌తో ఎవరికైనా అన్యాయం జరిగితే కోర్టును ఆశ్రయించాల్సింది వాళ్లు కదా? థర్డ్ పార్టీ ఎలా పిటిషన్ దాఖలు చేస్తుందని ప్రశ్నించారు. పిటిషన్‌పై ఆదేశాలు ఇచ్చేందుకు నిరాకరించిన న్యాయమూర్తి.. సర్వీస్ మ్యాటర్స్ పరిశీలించే బెంచ్‌కి ఈ పిటిషన్‌ను పంపాలని సూచించారు. హైకోర్టు నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో దేవాదాయశాఖ ప్రస్తుత కమిషనర్ సత్యనారాయణ రిలీవ్ అయ్యే అవకాశముంది. నాలుగు రోజుల కిందట జరిగిన ఐఏఎస్ అధికారుల బదిలీల్లో దేవాదాయశాఖ కమిషనర్, ఆ శాఖ ఇన్‌ఛార్జి కార్యదర్శి సత్యనారాయణను బీసీ సంక్షేమశాఖ కార్యదర్శిగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో దేవాదాయ శాఖ కమిషనర్‌గా రామచంద్ర మోహన్‌ను ప్రభుత్వం నియమించింది. ఆయన్ను ఎలాగైనా దేవాదాయ కమిషనర్ పదవి చేపట్టనివ్వకుండా కొందరు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయనకు అర్హత లేదంటూ హైకోర్టులో గురువారం ఒకరు పిటిషన్ వేశారు. గతంలో సింహాచలం భూముల కేసులో ఆయన్ను ప్రభుత్వానికి సరెండర్ చేశారని, సస్పెండ్ కూడా అయ్యారని, విజిలెన్స్ విచారణ జరుగుతోందని, అప్పట్లో కోర్టును తప్పుదోవ పట్టించి మళ్లీ ఉద్యోగంలో చేరారని అందులో ప్రస్తావించారు. విచారణ చేపట్టిన హైకోర్టు.. థర్డ్ పార్టీ పిటిషన్ దాఖలు చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆదేశాలు ఇచ్చేందుకు నిరాకరించింది.

## కేంద్రమంత్రి పర్యటనలో పొంగులేటి ఆగ్రహం

ఈ పర్యటనలో మంత్రి పొంగులేటి.. కలెక్టర్ పమేలా సత్పతిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వాట్ ఆర్ యూ డూయింగ్.. వాట్ ఈజ్ దిస్ నాన్ సెన్స్ అంటూ తీవ్రంగా ఆగ్రహించారు. అసలు కామన్ సెన్స్ ఉందా..? అని కలెక్టర్ ముఖం చూస్తూ సీరియస్ అయ్యారు. ఎస్పీ ఎక్కడ అంటూ ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కలగజేసుకుని.. కనీసం ఏసీపీ కూడా లేరని అన్నారు. కలెక్టర్‌పై పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నోరు పారేసుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## సిఎం రేవంత్ రెడ్డికి ఘనంగా స్వాగతం

సింగపూర్, దావోస్ పర్యటనలను విజయవంతం చేసి భారీగా పెట్టుబడులు తీసుకొచ్చారంటూ నేతలు, కార్యకర్తలు కొనియాడారు. దావోస్‌లో రూ.1,78,950 కోట్ల పెట్టుబడులపై వివిధ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. గత పర్యటనలో రూ.40,232 కోట్ల పెట్టుబడులు రాగా.. ఈసారి నాలుగు రెట్లు పెరిగాయి. తాజా పెట్టుబడులతో దాదాపుగా 50వేల ఉద్యోగాలు రానున్నాయి. మొత్తం 20 సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా సిఎంను కాంగ్రెస్ నేతలు అభినందించారు.

## సిఐడికి కిడ్నీ రాకెట్ కేసు

### ఎవకవరినీ ఉపేక్షించేది లేదన్న మంత్రి

హైదరాబాద్, : కిడ్నీ రాకెట్ కేసును సీఐడీకి అప్పగించాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ అంశాన్ని ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణిస్తోందన్న మంత్రి పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని, ఈ రాకెట్‌లో ఉన్న ప్రతి ఒక్కరిని అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. దోషులకు చట్టప్రకారం కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మరొకరు ఇలాంటి పని చేయాలంటే వణికిపోయేలా చర్యలుంటాయని మంత్రి హెచ్చరించారు. ఈ కేసులో ఇప్పటికే 8 మందిని పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో అలకానంద ఆస్పత్రి ఛైర్మన్ సుమంత్, మరో వ్యక్తి గోపి ఉన్నారు. మిగతా నిందితుల కోసం పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. ఆరు నెలలుగా అలకానంద ఆస్పత్రి కేంద్రంగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు జరుగుతున్నట్లు విచారణలో తేలింది. ఒక్కో శస్త్ర చికిత్సకు రూ. 50 లక్షలు వసూలు చేస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. అలకానంద ఆస్పత్రిని అధికారులు సీజ్ చేశారు. తమిళనాడు, కర్ణాటకకు చెందిన ఇద్దరు దాతలు, ఇద్దరు గ్రహీతలు గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## వక్ఫ్ సవరణ జెపిసిలో గందరగోళం

### సమావేశం నుంచి విపక్ష ఎంపల సస్పెన్షన్

న్యూఢిల్లీ : వక్ఫ్ సవరణ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ లో భాగమైన ప్రతిపక్ష ఎంపిలు శుక్రవారం సస్పెండ్‌కు గురయ్యారు. సస్పెండ్‌కు గురైన ఎంపిలలో మహ్మద్ జావైద్, కళ్యాణ్ బెనర్జీ(టిఎంసి), ఎ.రాజా (డిఎంకె), అసదుద్దీన్ ఒవైసీ, నాసీర్ హుస్సేన్ (ఎఐఎంఐఎం), మొహిబుల్లా నద్వీ, ఎం అబ్దుల్లా (ఎస్‌పి), అరవింద్ సావంత్, నదీముల్ హక్ (శివసేన యుబిటి), ఇమ్రాన్ మసూద్ ( కాంగ్రెస్)లకు చెందినవారు ఉన్నారు. బిజెపి సమావేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోందని ప్రతిపక్ష ఎంపి, టిఎంసి నేత కళ్యాణ్ బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశం కోసం ఢిల్లీకి చేరుకున్న తర్వాత సభకు సంబంధించిన అంశాలు, తేదీలను మార్చినట్లు చెప్పారని అన్నారు. ఫిబ్రవరి5న జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం సమావేశాన్ని ముగించేందుకు బిజెపి త్వరపడుతోందని కళ్యాణ్ బెనర్జీ మండిపడ్డారు. జనవరి 21 వరకు టూర్ ఉందని, జనవరి 24,25 తేదీల్లో సమావేశం ఉంటుందని టూర్ ముగిసిన తర్వాత రాత్రి నోటీసు ఇచ్చారని అన్నారు. జనవరి 30,31 తేదీలకు వాయిదా వేయాలని ఎ.రాజా సహా పలువురు చైర్మన్‌ను అభ్యర్థించారని, కానీ వారు నిరాకరించారని అన్నారు. జనవరి 22 సాయంత్రం 4.00 గంటలకు సవరణ అందించాలని తమకు నోటీసులు పంపారని అన్నారు. మొదట క్లాజ్ వారీగా చర్చ జరపాలని నిర్ణయించారని, గురువారం రాత్రి ఇక్కడకి రాగానే, జనవరి 27న సమావేశాన్ని షెడ్యూల్ చేశామని మాటమార్చిందని అన్నారు. జెపిసి సమావేశంలో ప్రతిపక్షాల ప్రవర్తన పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉందని బిజెపి ఎంపి నిషికాంత్ దూబే ఆరోపించారు. సభలో ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించాయని అన్నారు. తదుపరి సమావేశం జనవరి 27 ఉంటుందని, జనవరి 29న సమర్పణ ఉంటుందని అన్నారు. ప్రతిపక్షాలు ముఖ్యంగా అసదుద్దీన్ ఒవైసీ, జమ్మూకాశ్మీర్ ప్రతినిధులు పాల్గనలేదని, మిర్వాయిజ్ ఉమర్ ఫరూక్‌ను ఆహ్వానించామని చెప్పారని అన్నారు. ప్రతిపక్షాల సూచన మేరకు క్లాజ్ వారీగా చర్చ జరిపేందుకు చైర్మన్ సమావేశాన్ని వాయిదా వేశారని నిషికాంత్ మాట మార్చారు. సమావేశం జనవరి 27న జరగుతుందని, జనవరి 29న స్పీకర్‌కు సమర్పిస్తామని దూబే అన్నారు.

## తిరుమలలో దాతల గృహాలకు వ్యక్తిగత పేర్లు మార్పు

తిరుమల : తిరుమలలో దాతల సహకారంతో నిర్మించిన అతిథి గృహాలకు గతంలో ఆయా సంస్థలు, వ్యక్తుల పేర్లు ఉండగా వాటిని మార్చాలని తితిదే ధర్మకర్తల మండలి నిర్ణయించింది. మొదటగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తితిదే బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతుల విరాళంతో నిర్మించిన లక్ష్మీ వీపీఆర్ భవనం పేరును లక్ష్మీ భవన్‌గా మార్చారు. ఇదే తరహాలో తిరుమల వ్యాప్తంగా దాతల సహకారంతో నిర్మించిన 45 అతిథి గృహాలకు వ్యక్తిగత పేర్ల స్థానంలో ఆధ్యాత్మిక, ధార్మిక పేర్లను పెట్టనున్నారు. ఇప్పటికే పలువురు దాతలు ఇందుకు అంగీకారం తెలిపారు.

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

## - పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పంచాయతీరాజ్ శాఖ పరిధిలో నూతనంగా మంజూరు చేసిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, పాఠశాలల మరమ్మతు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఈ పనులకు సంబంధించి అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, వేగవంతంగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేద ప్రజలకు ఇండ్లు ఇవ్వాలి

## - పూర్తి రుణమాఫీ చేయాలి, రైతు బోనస్ ప్రతి రైతుకు అందేలా చూడాలి
## - ప్రతి పేద కూలికి ఆత్మీయ భరోసా ఇవ్వాలి
## - ప్రభుత్వ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ కార్యకర్తలకు కాకుండా నిజమైన అర్హులకు ఇవ్వాలని ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్ష దోరనితో సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇచ్చేలా వ్యవహరి స్తున్నారని అలా కాకుండా అర్హులైన పేద ప్రజలకు మాత్రమే సంక్షేమ పథకాలు అందేలా చేయాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచన మేరకు బిజెపి పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్, మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్ అధ్వర్యంలో శుక్రవారం పెద్దపల్లి ఆర్డీవో కు మెమోరండం అందజేశారు. ఆనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని,ప్రతి ఒక్క పేద కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తామని , అలాగే బ్యాంకులకు అప్పు ఉన్న ప్రతి ఒక్క రైతుకు 100% రుణమాఫీ చేస్తామని, ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావడం జరిగిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత తూతూ మంత్రంగా మాత్రమే రుణ మాఫీ కావచ్చు ఇతర పథకాలను నామా మంత్రంగా మాత్రమే అమలు చేయడం జరిగిందన్నారు. భారతీయ జనతా పార్టీ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే తమ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే కాకుండా పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇండ్లు ఇవ్వాలి, అలాగే ప్రతి పేద కూలికి 12,000 రూపాయలు ఇవ్వాలని మేము కోరడం జరుగుతున్నది. అలాగే 100% రుణమాఫీ చేయాలి అలాగే పెద్దపల్లిలో జరిగినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పబ్లిక్ మీటింగ్ కు ప్రజల నుండి వ్యతిరేకత రాకుండా ఉండడానికి మాత్రమే రైతులకు బోనస్ ఇచ్చి తదనంతరం బోనస్ ఇవ్వకుండా మోసం చేస్తున్నారని, కావున బోనస్ కూడా ప్రతి ఒక్క రైతులకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రైతుల పక్షాన కోరుతున్నామన్నారు. లేని యెడల భారతీయ జనతా పార్టీ పక్షాన అందోళత్మక కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరి స్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీలారపు పర్వతాలు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కావటీ రాజగోపాల్, తంగేడ రాజేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్,ఉప్పు కిరణ్, ఎర్రోళ్ళ శ్రీకాంత్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శీను, ఓల్లె తిరుపతి, ముంజ రాజేంద్ర ప్రసాద్,గుడ్ల సతీష్ కుక్క వంశీ, పిట్ట వినయ్, గాధాసి సతీష్ ,వేణు, సోడా బాబు హర్షదీప్. నోముల శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ భరోసా నిబంధనలు పేదలకు వెన్నుపోటు

## - ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేదలకు అందకుండా పోయింది.. ప్రజలు




**ధర్మారం, జనవరి 24 (ది క్రైమ్ న్యూస్):** ఆత్మీయ భరోసా నిబంధనలు పేదలకు వెన్నుపోటు గా మారిందని ప్రజలు అంటున్నారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా భూమి లేని నిరుపేదలకు అందకుండా పోయిందని పేదోనీ ఓటు కు లేని నిబంధనలు ఆత్మీయ భరోసా కు అడ్డు ఏందుకు అని ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో గల గ్రామాలలో భూమి లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందకుండా పోతుంది అంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా పేదలకు రేషన్ కార్డులు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా వంటి నాలుగు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసే విధంగా గ్రామ సభల ద్వారా అర్హులను గుర్తించి ఎంపిక చేయడం జరుగుతుందని ప్రభుత్వం అంటోంది అధికారులు గ్రామసభల్లో అర్హులైన వారి పేర్లను తెలుపుతున్నారు. కానీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులైన వారికి రాలేదని గ్రామాలలో చర్చనీయంగా మారింది. పేదలకు అందవలసిన ఆత్మీయ భరోసా అందకుండా పోతుందని ప్రజలు తమ ఆవేదన తెలుపుతున్నారు. భూమి లేని వారికి ఆత్మీయ భరోసా అన్నారు. ఇప్పుడేమో ఉపాధి హామీ పనికి పోలేదని లిస్టులో పేరు రాకుండా పోయింది అని అధికారులు అంటున్నారు భూమి ఉండి ఉపాధి హామీ పని చేసిన వారు నిరుపేదలుగా ప్రభుత్వానికి కనిపిస్తున్నారా అని ప్రజలు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పొట్టకూటి కోసం ఒకచోట పని చేసుకుంటూ ఉన్న మాకు ఆత్మీయ భరోసా ఇవ్వకుండా అన్ని ఉన్నవారికి ఆత్మీయ భరోసా వంటి పథకాలను అమలు చేయటం ఏంటని ధ్వజమెత్తారు ఇప్పటికే గ్రామ సభల్లో గందరగోళంగా మారగా ప్రభుత్వ నిబంధనలో ప్రకారమే పేర్లు వచ్చాయి అంటున్నారు అధికారులు ఆత్మీయ భరోసా నిబంధనలను సవరించి ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోకపోతే పేదవారికి అన్యాయం చేసినట్టే అవుతుందని ప్రజలు భావిస్తున్నారు.

# గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు





**కాళేశ్వరం జనవరి 24 (ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం గోదావరి తీరం వద్ద శుక్రవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. గోదావరి తీరం వద్ద భక్తులు వదిలేసిన దుస్తులు, వ్యర్థాలు అపరిశుభ్రంగా మారి పేరుకు పోవడంతో గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ ఆధ్వర్యంలో పారిశుద్ధ సిబ్బంది వ్యర్థాలను తొలగించి ట్రాక్టర్లో డంపింగ్ యార్డ్ కు చేరవేశారు.

# కరీంనగర్ స్మార్ట్ సిటీ, మానేర్ రివర్స్ ఫ్రంటు ప్రాజెక్టులపై విచారణ చేయించాలి

## - సివిల్ కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసు పెట్టి జైలుకు పంపాలి
## - రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ప్రభుత్వానికి డిమాండ్




కరీంనగర్ టౌన్, జనవరి 24(ది క్రైమ్ న్యూస్): కరీంనగర్ స్మార్ట్ సిటీ పనుల్లో, అవినీతి జరిగిందని స్మార్ట్ సిటీ పనుల్లో నాణ్యత లేదని, కరీంనగర్లో మానేర్ రివర్స్ ఫ్రంట్ పేరు మీద ప్రాజెక్టు తీసుకొని వచ్చి లక్షల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ఆరోపించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వీటి పైన విచారణ చేయించి బాధ్యులపై చర్య తీసుకొని క్రిమినల్ కేసు పెట్టి. జైలు పంపాలని డిమాండ్ చేశారు. లేకుంటే రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలోపెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కరీంనగర్ పట్టణంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యాలయంలోపార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. స్మార్ట్ సిటీ, రివర్స్ ఫ్రంట్ ప్రాజెక్ట్ పై సమగ్ర విచారణ చేయకపోతే ప్రజానాయ పోరాటం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.

# సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వెళితే సహించేది లేదు

## - దళిత లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొంకూరి కైలాసం

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** దళిత లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్, మహనీయుల ఆశయ సాధన సంఘం లో ఉన్న ఎవరైనా సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వెళితే సహించేది లేదని మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపకులు, దళిత లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొంకూరి కైలాసం అన్నారు. శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘ నిబంధనలను అనుసరించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న జిల్లా మహనీయుల సాధన సంఘం అధ్యక్షులు, బహుజన లేబర్ అసోసియేషన్ సభ్యులు అంబాల నరేష్ ను తమ సంఘాల నుండి తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. తమ సంఘంలో క్రియాశీలక పదవుల్లో ఉన్న ఆయన మిగతా సంఘాలతో కలిసి నడుస్తున్నాడని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సంఘం నిబంధనలను అతిక్రమించిన నరేష్ ను ఈ మేరకు తొలగించినట్లు ఆయన తెలియజేశారు. ఇక నుండి అతనితో తమ సంఘానికి ఎలాంటి లావాదేవీలు ఉండవని, తమకు సంబంధం లేకుండా జరిగే ఏ కార్యక్రమాల్లో తమ జోక్యం ఉండదని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని బొంకూరి కైలాసం తెలిపారు.

# రైతు భరోసా కొరకు దరఖాస్తు చేసుకోండి





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 24:** కమాన్ పూర్ మండలంలోని రైతు భరోసా రాని వారు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ ఒక ప్రకటనలో కోరారు. రైతు భరోసా లబ్ధి పొందుటకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇందులో భాగంగా 1జనవరి 2025 లోపు పట్టాదారు పాస్బుక్ పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా గతంలో రైతుబంధు పొందిన రైతులు మరల రైతు భరోసా కొరకు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. దరఖాస్తు ఫారం తో పాటు పట్టాదారు పాస్ పుస్తకం బ్యాంకు పుస్తకం ఆధార్ కార్డు జిరాక్స్ లు జత చేసి సంబంధిత వ్యాసాలు అధికారికి అందజేయవలసిందిగా ఆయన అన్నారు. అదేవిధంగా ఏదైనా బ్యాంకు ఖాతాలో మార్పు చేయాలని కోరుతున్న రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి దరఖాస్తు చేసుకొని వారి యొక్క బ్యాంకు ఖాతా జిరాక్స్ జతపరుస్తూ బ్యాంకు ఖాతా నెంబర్ మార్పు చేసుకోగలరని ఆయన స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## నిరంకుశ విధానాలను మొగ్గలోనే తుంచేయాలి !

ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసి కనీసం 8 గంటల పని కాలాన్ని సాధించి మేడే జరుపుకుంటున్న వేళ ఇటీవల అందుకు భిన్నంగా కొందరు కార్పోరేట్లు చేస్తున్న వ్యాఖ్యలు దీనిని అవహేళన చేసేలా ఉన్నాయి. అంతెందుకు ఉద్యోగులను పని యంత్రాలుగా భావిస్తున్నారు. నిరంతరం ఊడిగం చేసేలా..ఇల్లూ వాకిలి వదిలేసి పనికే పరిమితం కావాలన్న వీరి నిరంకుశ ఆలోచన విధానాలను ఆదిలోను తుంచేయాలి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జరుగబోతున్న వేళ విపక్షాలు ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించాలి. పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రతల లేకుండా, జీవితంలో ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో తెలియ కుండా చేస్తున్నారు. నిజానికి ఈ సమయంలో అయినా ఇక ఉద్యోగాలకు భద్రత కల్పించేలా, పనిగంటలు నిర్దేశించే లా కఠిన చర్యలకు ప్రభుత్వాలు ఉపక్రమించాలి. నిజానికి పనిచేసే ప్రదేశంలో మంచి వాతావరణం ఉంటే చెప్పకుండానే ఉద్యోగులు శ్రమిస్తుంటారు. ఇక అసలు విషయానికి వస్తే....వారానికి 90 పని గంటలు ఉండాలంటూ ఎల్ అండ్ టి ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రమణ్యన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఆయన దుర్మార్గపు వర్గ స్వభావాన్ని బట్టబయలు చేసాయి. 'ఇంట్లో కూర్చుని ఏం చేస్తారు? భార్యను ఎంతసేపు తదేకంగా చూస్తూ కూర్చుంటారు? ఆదివారం పూట కూడా పనిచేయించలేక పోతున్నందుకు బాధపడుతున్నాను' అని అయన అన్నారు. కొన్నాళ్ల క్రితం ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి కూడా ఇటువంటి వ్యాఖ్యలే చేసిన విషయం తెలిసిందే. వారానికి 70గంటలు పనిచేయాలని నారాయణమూర్తి అప్పట్లో చెప్పారు. ఇప్పుడు సుబ్రమణ్యన్ మరో 20 గంటలు అదనంగా కలిపి 90 గంటలు వారానికి పనిచేసి తీరాలంటున్నారు. అలా చేస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన చెబుతున్నారు. ఈ వ్యాఖ్యలపై కార్మికలోకం సహజంగానే ఆగ్రహిస్తోంది. ఇది పారిశ్రామిక విప్లవం తొలినాళ్లలో కనిపించిన బానిస మనస్తత్వానికి నిదర్శనం. దీనిని ఆదిలోనే అరికట్టాలి. కేంద్రం దీనిపై ఎలాంటి స్పందనా చూపలేదు.అందుకే విపక్షాలు పార్లమెంట్ సమావేశాల్లో దీనిని ప్రస్తావించి , ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారి మనస్తత్వాన్ని ఎండగట్టాలి. అవసరమైతే కార్మిక చట్టాలను బలోపేతం చేసేందుకు పూనుకోవాలి. పనిదినాలు, సెలవులు,కార్మిక చట్టాలు చట్టుబండలు అవుతున్న వేళ వీరు ఇలా రెచ్చిపోతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ఉద్యోగులను యంత్రాలుగా చూస్తున్నారు. భారతీయ కార్మికుల రక్త, మాంసాలను దోచుకోవడానికి పోటీ పడుతున్నారన్న భావన కలుగుతోంది. ఇలాంటి వారిని నిగ్గదీయాలి. ఇదే సమయంలో కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి. ఐటి ఉద్యోగులే కాకుండా చిన్నాచితక కంపెనీలు, రియల్ ఎస్టేట్‌లో పనిచేస్తున్న దినసరి కూలీలు ఇప్పటికే వెట్టి చాకిరీ చేస్తున్నారు. ఇలాంటి వారి గురించి ఆరా తీయాలి. కార్పొరేట్ ప్రపంచంలో కూడా సుబ్రమణ్యన్ వ్యాఖ్యలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతుండటం గమనార్హం. హర్ష్ వర్ధన్ గోయెంకా, ఆనంద్ మహీంద్ర తదితరులు ఆ వ్యాఖ్యలలోని హేతుబద్ధతను తప్పు పట్టారు. కార్పొరేట్–మతశక్తుల కూటమిగా కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా పనిగంటలను పెంచేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా లేబర్‌కోడ్‌లను రూపొందిం చింది. ప్రస్తుతమున్న గరిష్ట పనివేళలను మార్చడానికి ఆ కోడ్‌లలో ప్రతిపాదించింది. కార్మిక సంఘాల నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో లేబర్ కోడ్‌లను ఇంకా నోటిఫై చేయలేదు. మరోవైపు వివిధ రాష్ట్రాల్లో ఉన్న కొన్ని బిజెపి ప్రభుత్వాలు కూడా పనిగంటలు పెంచేందుకు చట్టాలు తీసుకు రావడానికి చేస్తున్న ప్రయత్నాలను కార్మిక సంఘాలు అడ్డుకుంటున్నాయి. ఉత్పత్తిని పెంచడానికి, ఆర్థిక వృద్ధిని సాధించడానికి కార్మికులు ఎక్కువ గంటలు పని చేయాలని కొన్ని కార్పొరేట్ శక్తుల మాదిరిగానే ప్రభుత్వాలు కోరుకుంటుం డటం గమనార్హం. ఇది కార్మికుల రక్తమాంసాలతో కార్పొరేట్లకు లాభాలను వండి, వడ్డించే దుర్మార్గ చర్య! పనిగంటలు పెంచితే కార్మికులు గుండెపోటుతో మరణించే అవకాశం ఉందంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన హెచ్చరిక ఈ సందర్భంగా గర్తించాలి. నిజానికి మనిషి పనిచేయడానికి కొన్ని గంటలు మాత్రమే అవకాశం ఉంటుంది. ఆ తరవాత విశ్రాంతి కూడా అంతే ముఖ్యం. కొంత ఉల్లాసం కూడా అవసరం. అలా చేయలేకపోతే మనిషి శరీరం పనిచేయదు. మెదడు ఆలోచించదు. మొద్దుబారి పోతుంది. నిజానికి దేశాభివృద్ధికి ఆటకం కలిగిస్తున్న అంశాలేమిటి? ప్రస్తుత సంవత్సరం జిడిపి 6.4 శాతానికి తగ్గుతుందని, నాలుగేళ్లలో ఈ స్థాయి పతనం ఎప్పుడూ లేదని జాతీయ గణాంకాల సంస్థ తెలిపింది. ప్రజల వద్ద కొనేందుకు డబ్బు లేకపోవడంతో దేశీయ మార్కెట్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఫలితమిది. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న వారి వాస్తవ ఆదాయంలోఎటువంటి పెరుగుదల లేదు. దానికి తోడు ద్రవ్యోల్బణం వెంటాడుతోంది. నిరుద్యోగం ఏటికేడాది పెరుగుతూనే ఉంది. పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి ప్రభావాలు మార్కెట్‌ను వెంటాడుతూనే ఉన్నాయి. మరోవైపు కేంద్ర ప్రభుత్వం సామాజిక సంక్షేమ వ్యయాన్ని తగ్గిస్తోంది. రైతుల పంటలకు కనీస మద్దతు ధర లభించడంలేదు. ఉపాధిహామీ నిధుల్లోనూ కేంద్రం కోత పెట్టింది. కార్మికులు శ్రమించి అధికోత్పత్తి చేసినా మార్కెట్లలో కొనే నాధుడు లేని పరిస్థితి నెలకొంది. ఈ అస్తవ్యస్థ విధానాలు మారాలి. సరైన విశ్రాంతి, వినోదంతోనే కార్మికలోకం అసాధ్యమైన విజయాలను సైతం సుసాధ్యం చేస్తుందన్న నిజాన్ని పాలకవర్గాలు గుర్తించాలి. ఎనిమిది గంటల పని హక్కును పోరాడి సాధించుకున్న కార్మికవర్గం మళ్లీ అలాంటి పోరాటాలు చేసైనా దానిని నిలబెట్టుకోవాల్సిన అవసరాన్ని తాజా ఘటనలు గుర్తు చేస్తున్నాయి. ఈ క్రమంలో కేంద్రం ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలి. మనుషులను బానిసలుగా భావించే వర్గాలను గుర్తించి చీల్చి చెండాడాలి.

# కెన్నడీ హత్యలో నిజాలు బయటకు వచ్చేనా?



### దర్యాప్తు చేసిన కనుగొనాలనే తపాత్రయంలో ట్రంప్

### అధ్యక్షుడి ఆదేశాలతో కదలనున్న ఫైలు

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పాలనలో జోరు పెంచారు. నిత్యం పదుల సంఖ్యలో కార్యనిర్వాహక ఉత్తర్వుల పై సంతకాలు చేస్తున్న ఆయన.. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్. కెన్నడీ , మాజీ సెనెటర్ రాబర్ట్ ఎఫ్. కెన్నడీ, పౌర హక్కుల కార్యకర్త మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ హత్యలకు సంబంధించిన దస్త్రాలను బహిర్గతం చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు.జాన్ ఎఫ్.కెన్నడీ హత్యకు సంబంధించిన పూర్తి రికార్డులను ఎలా బహిర్గతం చేస్తారన్న దానిపై 15 రోజుల్లోపు ప్రణాళిక సమర్పించాలని నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్‌ను ట్రంప్ ఈ ఉత్తర్వుల్లో ఆదేశించారు. ఇక, రాబర్ట్ ఎఫ్. కెన్నడీ, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ హత్యల దస్త్రాల విడుదలపై 45 రోజుల్లోగా ప్లాన్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేసిన తర్వాత ఓవల్ ఆఫీసు నుంచి ట్రంప్ మీడియాతో మాట్లాడారు. 'ఇవి చాలా పెద్ద విషయాలు. ఇందులో నిజానిజాల కోసం కొన్ని దశాబ్దాలుగా చాలా మంది ప్రజలు ఎదురుచూస్తున్నారు. హత్యల వెనుక ఏం జరిగిందో తెలుసుకునే హక్కు బాధిత కుటుంబాలు, అమెరికా ప్రజలకు ఉంది. అన్ని విషయాలు బయటకొస్తాయి. ప్రజా ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నా' అని అధ్యక్షుడు వెల్లడించారు. జాన్ ఎఫ్. కెన్నడీ హత్యపై ట్రంప్ గతంలోనూ పలుమార్లు మాట్లాడారు. ఆయన మరణించి 60 ఏళ్లు అవుతోందని, ఇప్పటికీ ఆ హత్య రహస్యంగానే ఉందని వ్యాఖ్యానించారు. తాను తిరిగి వైట్‌హౌస్‌కు వస్తే.. ఆ పత్రాలన్నింటినీ బహిర్గతం చేస్తానని ఎన్నికల ప్రచారం సమయంలో హామీ ఇచ్చారు. 1961లో అమెరికాకు 35వ అధ్యక్షుడిగా జాన్ ఎఫ్.కెన్నడీ బాధ్యతలు చేపట్టారు. 43 ఏళ్లకే ఆ పీఠాన్ని అధిరోహించిన అతి పిన్న వయస్కుడిగా అరుదైన ఘనత సాధించారు. 1963 నవంబరు 22న టెక్సాస్ పర్యటనకు వెళ్లగా ఆయనపై దాడి జరిగింది. కాన్వాయ్‌లో ప్రయాణిస్తుండగా.. దుండగుడు వెనుక నుంచి కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఈ హత్య కేసులో తొలుత లీ హార్వే అనే వ్యక్తిని అరెస్టు చేయగా.. కేసు దర్యాప్తు జరుగుతున్న సమయంలో అతడు కూడా హత్యకు గురయ్యాడు. హార్వేను చంపిన వ్యక్తిని అరెస్టు చేసి శిక్ష వేయగా.. కొంతకాలం తర్వాత అతడు క్యాన్సర్‌తో మరణించాడు. నాటి నుంచి కెన్నడీ హత్య ఘటన రహస్యంగానే ఉంది.కెన్నడీ 1968లో హత్యకు గురయ్యారు. అధ్యక్ష ఎన్నికలకు ముందు డెమోక్రటిక్ పార్టీ ప్రైమరీలు జరుగుతున్న సమయంలో ఇది చోటుచేసుకుంది. అంబాసిడర్ హోటల్‌లో కార్యకర్తల నుద్దేశించి ప్రసంగించి బయటకు వస్తుండగా.. రాబర్ట్‌పై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయ పడిన ఆయన అక్కడికక్కడే మృతిచెందారు. నిందితుడిని పాలస్తీనాకు చెందిన సిర్హాన్‌గా గుర్తించారు. హక్కుల కార్యకర్త మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ కూడా 1968లోనే ఓ ర్యాలీలో మాట్లాడుతూ హత్యకు గురయ్యారు.

# ఫిబ్రవరి రెండవ వారం నుంచి రాజధాని పనులు

### ఈ నెలాఖరులోగా టెండర్ ప్రక్రియ పూర్తి పనులను పరిశీలించిన మంత్రి నారాయణ



అమరావతి : ఫిబ్రవరి రెండవ వారం నుంచి రాజధాని పనులను ప్రారంభిస్తామని రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి పి.నారాయణ ప్రకటించారు. రాజధానిలో శాశ్వత సచివాలయం, హైకోర్టు భవనాల పునాదులలో నిల్వ ఉన్న నీటిని తోడివేసే పనులను మంత్రి శుక్రవారం పరిశీలించారు. టవర్లు, హైకోర్టు రాఫ్ట్ ఫౌండేషన్ వద్ద నీటి పంపింగ్ వద్ద జరుగుతున్న పనుల గురించి ఆరా తీశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాజధాని పనులకు సంబంధించి ఇప్పటివరకు 40 టెండర్లు పిలిచామని అన్నారు. జనవరి నెలలోగా టెండర్ల పక్రియ పూర్తి చేసి ఫిబ్రవరి రెండవ వారంలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. న్యాయపరమైన అంశాల కారణంగా పనుల ప్రారంభం ఆలస్యమైందన్నారు. 2015 జనవరి ఒకటో తేదీన ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ ఇస్తే కేవలం 58 రోజుల్లోనే రైతులు 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారని అన్నారు. రాజధాని అమరావతిని ప్రపంచంలో టాప్ 5 లో ఒకటి గా చేయాలని లక్ష్యంగా పెట్టుకొని ఐకానిక్ భవనాలు డిజైన్లను నార్మన్ ఫాస్టర్ చేత చేయించామన్నారు. అధికారులు, ఉద్యోగులు, జడ్జీలు కోసం 2019కు ముందే మొత్తం 4,053 అపా÷–టం÷–మెంట్లు పనులు ప్రారంభించామని చెప్పారు. తమపై కక్షతో గత ప్రభుత్వం నిర్మాణాలు ఆపేసిందన్నారు. అసెంబ్లీ ని 250 మీటర్ల ఎత్తులో నిర్మించి సమావేశాల నిర్వహణతోపాటు మిగిలిన రోజుల్లో టూరిజం స్పాట్ గా చేయాలని డిజైన్ చేశామన్నారు. రాష్ట్ర స్థాయి అధికారులు అందరూ ఒకచోట ఉండేలా 5 అడ్మినిస్ట్రేటివ్ టవర్ లు డిజైన్ చేశామని చెప్పారు. కోటి 3 వేల చదరపు అడుగులతో భవనాలు డిజైన్ చేసి పనులు ప్రారంభించామని, గత ప్రభుత్వం నిర్మాణాలన్నింటినీ నీళ్ళలో పెట్టేసిందని ఆరోపించారు. నీళ్లలో ఉండటంతో నాణ్యత కోసం ఐఐటి నిపుణులతో అధ్యయనం చేయించామని మంత్రి చెప్పారు. విద్యుత్ లైన్ లు, డ్రైనేజీలు, తాగు నీటి పైపులు అన్నీ అండర్ గ్రౌండ్ లో ఉండేలా డిజైన్ చేశామన్నారు. గత ప్రభుత్వం మొత్తాన్ని అడవిగా మార్చేసిందని విమర్శించారు. న్యాయపరమైన కారణాలతో పనుల ప్రారంభం ఆలస్యం అయిందని, ఇప్పటి వరకూ మొత్తం 40 పనులకు టెండర్లు పిలిచామని అన్నారు. జనవరి నెలాఖరు లోగా అన్నీ పూర్తి చేసి ఫిబ్రవరి రెండో వారంలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ డి ఎ, ఇతర శాఖల అధికారులు పాల్గన్నారు.

# యూజీసీ ముసాయిదాకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలి : మాజీ ఎంపీ వినోద్‌కుమార్

హైదరాబాద్ : యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కొత్త నిబంధనలపై అనేక రాష్ట్రాలు నిరసన తెలుపుతున్నాయని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వినోద్ కుమార్ తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో కూడా యూజీసీ ముసాయిదాకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం వినోద్ కుమార్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. తమిళనాడు అసెంబ్లీ యూజీసీ నిబంధనలకు వ్యతిరేకంగా తీర్మానం చేసి పంపింది. ఫెడరల్ స్ఫూర్తిని మంట గలుపుతున్నారని తమిళనాడు సీఎం స్టాలిన్ కేంద్రప్రభుత్వంపై మండిపడ్డారు. కేరళ సీఎం కూడా యూజీసీ ప్రతిపాదనలను వ్యతిరేకించారు. ఎన్డీఎ భాగస్వామ్య పక్షమైనప్పటికీ జేడీయూకి చెందిన బీహార్ సీఎం నితీష్ కుమార్ కూడా యూజీసీ ప్రతిపాదనలు వ్యతిరేకించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంకా స్పందించలేదు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సీఎం అయినప్పటికీ యూజీసీ ముసాయిదాపై స్పందించడం లేదు. తెలంగాణ అసెంబ్లీలో యూజీసీ ముసాయిదాకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని వినోద్ కుమార్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభిప్రాయాలను యూజీసీ చైర్మన్ జగదీశ్ కుమార్‌కు ఈ రోజే పంపామని మాజీ ఎంపీ తెలిపారు. యూజీసీ ముసాయిదా రాష్ట్రాల హక్కులను హరించే విధంగా ఉన్నాయి. తక్షణమే కొత్త ప్రతిపాదనలు విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. వీసీలను నియమించే అధికారం గవర్నర్‌కు కట్టబెట్టడం అప్రజాస్వామికం. డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టాలి.. వీసీలను మాత్రం కేంద్రం నియమిస్తుందా..? ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం అని వినోద్ కుమార్ స్పష్టం చేశారు. ప్రొఫెసర్ల నియామకానికి ఉన్న నిబంధనలు మార్చే ప్రయత్నాన్ని కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. తమకిష్టమైన వారిని బోధనానుభవం లేకున్నా కేంద్రం నియమించే అధికారం కొత్త నిబంధనలతో కలుగుతుంది. దీన్ని కూడా వ్యతిరేకిస్తున్నాం. త్వరలో కేంద్ర విద్యా శాఖ మంత్రి దేవేంద్ర ప్రధాన్‌ను కలిసి యూజీసీ ముసాయిదాపై బీఆర్ఎస్ అభ్యంతరాలను తెలియజేస్తాం. తెలంగాణలో జాతీయ రహదారులకు సంబంధించి నితిన్ గడ్కరీని కలిసి వినతి పత్రం ఇస్తాం. సిద్ధిపేట, సిరిసిల్ల, వేములవాడలో పెండింగ్ జాతీయ రహదారులపై చర్చిస్తామని వినోద్ కుమార్ తెలిపారు.

# 23 ఏకలవ్య విద్యాలయాల్లో ప్రవేశాలకు వెలువడిన నోటిఫికేషన్

### ఫిబ్రవరి 16వ తేదీలోగా ఆన్‌లైన్ చేసుకోవాలి


హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 23 ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయాల్లో 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరో తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువడింది. వీటిల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఉచిత వసతి, భోజనం, విద్య అందిస్తారు. ఇంగ్లిస్ మీడియంలో సీబీఎస్ఈ సిలబస్‌తో విద్యాబోధన చేస్తారు. గిరిజన, ఆదివాసి గిరిజన, సంచార గిరిజన, పాక్షిక సంచార గిరిజన, డీనోటిఫైడ్ ట్రైబ్ కేటగిరీలకు చెందిన విద్యార్థులకు వీటిల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఫిబ్రవరి 16, 2025వ తేదీలోగా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్ష ద్వారా వీటిల్లో అడ్మిషన్లు ఇస్తారు. తెలంగాణ ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశాలు పొందే విద్యార్థులకు ఈఎంఆర్ఎస్ సెలెక్షన్ టెస్ట్ (ఈఎంఆర్ఎస్ఎస్‌టీ)– 2025 ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. మార్చి 16వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుంది. రాష్ట్రంలోని ప్రతి ఏకలవ్య ఆదర్శ గురుకుల స్కూల్‌లో ఆరో తరతగతిలో 60 సీట్ల చొప్పున ఉంటాయి. ఇలా మొత్తం 23 విద్యాలయాల్లో 1,380 వరకు సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో 690 బాలురు, 690 బాలికలకు సీట్లు కేటాయిస్తారు. ఏకలవ్య గురుకులాల్లో ఆరో తరతగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తప్పనిసరిగా 2023–24 లేదా 2024–25 విద్యాసంవత్సరంలో ఏదైనా ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన స్కూల్‌లో 5వ తరగతి చదివి లేదా చదువుతూ ఉండాలి. ఇంటివద్ద ఐదో తరగతి చదివిన విద్యార్థులు కూడా అర్హులే. అలాగే విద్యార్థి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.లక్షన్నరకు మించకూడదు. విద్యార్థుల వయసు మార్చి 31, 2025 నాటికి 10 నుంచి 13 ఏళ్ల మధ్య ఉండాలి. అంటే మార్చి 31, 2012 నుంచి మార్చి 31, 2015 మధ్య జన్మించి ఉండాలి. రాత పరీక్షలో వచ్చిన ర్యాంకు, రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఆరో తరగతిలో ప్రవేశాలకు నిర్వహించే ఎంట్రన్స్ టెస్ట్ మొత్తం 100 మార్కులకు ఉంటుంది. మెంటల్ ఎబిలిటీలో 50 ప్రశ్నలు, అరిథ్‌మెటిక్‌లో 25 ప్రశ్నలు, తెలుగు, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 25 ప్రశ్నల చొప్పున అడుగుతారు. తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో పరీక్ష నిర్వహిస్తారు. ఆసక్తి కలిగిన వారు ఫిబ్రవరి 16, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద ప్రతి ఒక్కరూ రూ.100 చెల్లించాలి. మార్చి 16వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుంది. మార్చి 31, 2025న ఫలితాలు వెల్లడిస్తారు. మొదటి దశ ప్రవేశాలు మార్చి 31, 2025 నుంచి ప్రారంభమవుతాయి.

# బాలకృష్ణుని లీలాభిరామం!

శుకుడు పరీక్షిత్తుతో రాజా! ఒకనాడు తల్లి యశోద పెల్లుబికిన ప్రేమతో చేపు వచ్చిన పాలను ఒడిలో పరున్న నల్లనయ్యకు తాగించింది. ఆ కల్లిబొల్లి పిల్లవాడు అల్లరిగా చిరునవ్వుతో నిద్ర వస్తున్నట్టు మెల్లన లీలగా ఆవులించాడు. కొండగుహ వంటి వాని నోటిలో– అవని, ఆకాశం, జ్యోతిర్మండలం, సూర్యచంద్రులు, పంచభూతాలు, పయోధులు, పర్వతాలు, సర్వనదులు, చరాచర బ్రహ్మాండమంతా కనిపించింది. యశోద అరమోడ్పు కళ్లతో నివ్వెరపోయింది. 'అమ్మా! నేను పాలు తాగుతున్నానంటే నాలో ఉన్న, 'అంతస్థం యస్య విశ్వం సురనర ఖగ గో భోగి గంధర్వ దైత్యైః'– (విష్ణు సహస్ర నామ స్తోత్రం) నేనే అయిన విశ్వమంతా కూడా నీ స్తన్యాన్ని పానం చేస్తోంది' అని సూచించడమే ఈ లీలా పరమార్థం. బలరామకృష్ణులు పెరిగి పెద్దవాళ్లు అవుతున్నారు. తన ఈడు బాలురతో బాల్యక్రీడలు మరగి గోకులంలోని ఆ బాలగోపాలన్నీ చాలా చక్కగా ఆనంద డోలికలలో ఓలలాడిస్తున్నారు. వచ్చీరాని ముద్దుమాటల ముచ్చట్లతో పరమ సుఖానికి ఉన్న సరిహద్దులను చెరిపేస్తున్నారు. 'నాన్నలూ! ఏదీ! నాట్యమాడండి' అని ఇందు వదనలు– గోపికలు అంటే చాలు, వెంటనే కందువ– చతురతతో చేతులు, కాళ్లు అందంగా కదుపుతారు. వారిని ఆలోకించే– చూచే కొద్దీ గోకులంలోని లోకులందరికీ ఒక నిరాకుల– స్వస్థమైన తన్మయత్వం కలుగుతోంది. ఈ బాలలీలా వర్ణనంలో పోతన, భగవత్ వాసుదేవ తత్వాన్ని భాసురంగా ద్యోతన పరచే– ప్రకాశింపజేసే నూతన స్ఫురణ కల అమూలకాలైన అనేక అమూల్య కందాలను ఎంతో అందంగా వెలయించాడు%ా

'నగవుల నవిద్య పోఁడిమి
నగుబాటుగఁ జేయనేర్చు నగవరి యంతన్
నగు మొగము తోడ మెల్లన
నగుమొగముల సతులఁజూచి నగనేర్చె నృపా!'

రాజా! బాలకృష్ణుడు చిరునవ్వు చిందిస్తే జన్మజన్మల చాల దట్టమైన అజ్ఞానం ఒక్కపెట్టున నవ్వుల పాలైపోతుంది. విజ్ఞానం పుట్టుకొస్తుంది. అట్టి లోకాంతరంగుడు– సర్వజీవ అంతర్యామి అయిన శ్రీకాంతుడు ఇంతటి వింత బాలకుడై తనను చూచి నవ్వే– ఆనందించే గోపకాంతలను గాంచి రవ్వంత నవ్వడం నేర్చాడు.



ఆధ్యాత్మికం

# బాలికలు గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలి

## - జాతీయ బాలికల దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం వేడుకలలో పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గతంలో బాలికలకు విద్య అవకాశాలు చాలా తక్కువగా ఉండేవని, ఆ పరిస్థితి నేడు మారి బాలికలకు సమానంగా విద్యా అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని, బాలికలు ఈ రంగంలో రాణించలేరు అనే అపోహలను తొలగించే దిశగా బాలికలంతా విద్య, వైద్యం, క్రీడలు, సాంస్కృతిక, మొదలైన వివిధ అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. బాలికలను సం రక్షించాలని, వారిని




చదివించాలని బాల్య వివాహాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నేటి బాలికలు ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు .అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బేటి బచావో బేటి పడావో కు మద్దతుగా ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ బోర్డు పై కలెక్టర్ సంతకం చేశారు. ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం సంబంధించి పోస్టర్ ఆవిష్కరించారు, కలెక్టరేట్ ఆవరణలో విద్యార్థినులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జిసిడిఓ జి. కవిత, పెద్దపల్లి సీడీపీవో కె. కవిత, సంపద కుమారి ,అంగన్వాడీ సూపర్వైసర్లు ప్రేమలత, పుష్పాలత,డిసిపిఓ పి. కమలాకర్, పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ కె. అనిల్, సఖి కోఆర్డినేటర్ డి. స్వప్న, చైల్డ్లైన్ కోఆర్డినేటర్ బి. ఉమాదేవి, మహిళా సాధికారత ఫైనాన్షియల్ లిటరసీ ఎస్. సంధ్య, అకౌంటెంట్ సమత, ఐసిపిఎస్, సఖి బృందాలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను వేధిస్తే నిర్భయంగా పోలీసులకు ఫోన్ చేయండి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 24:** మహిళలను ఎవరైనా వేధిస్తే వెంటనే పోలీసులకు ఫోన్ చేయాలి అని షీ టీం ఇన్చార్జి ఏఎస్ఐ మల్లన్న స్నేహలతలు అన్నారు.శుక్రవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, ఎన్ టి పి సి, అన్నపూర్ణ కాలనీ లోని కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జ్ ఏ ఎస్ ఐ మల్లన్న మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యులు స్నేహలత, హెడ్ మాస్టర్ మంజూష ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో ఎన్టీపీసీ ప్రజాభిప్రాయ సేకరణ జరగాలి

## - రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్
## - ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమ భద్రత ఏర్పాట్లపై సమీక్ష

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** ఎన్టీపీసీ జ్యోతినగర్‌లోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఈ నెల 28న ఎన్టీపీసీ 2400 మెగావాట్ల కొత్త ప్లాంట్ నిర్మాణం కోసం జరిగే ప్రజాభిప్రాయ సేకరణ అన్ని శాఖల సమన్వయంతో ప్రశాంతమైన వాతావరణంలో జరగాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమ భద్రత ఏర్పాట్లపై రామగుండం కమిషనరేట్‌లో సిపి ఎం.శ్రీనివాస్ పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ వేణు, పెద్దపల్లి డీసీపీ చేతనతో కలిసి ఎన్టీపీసీ, రెవిన్యూ అధికారులు, ఇతర శాఖల అధికారులతో శు క్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజాభిప్రాయ సేకరణలో పటిష్టమైన భద్రత బందోబస్తు ఏర్పాట్లు, కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, చర్యలు, ఎన్ని గ్రామాలు, ఎంత మంది ప్రజలు హాజరు అవుతారు, సమావేశంలో పాల్గొనే ముఖ్యమైన వారి లిస్ట్ గురించి, పాస్‌ల ఇష్యూ, బారికేటింగ్ ఏర్పాటు, మీటింగ్ ఏర్పాట్లు, పబ్లిక్ ఎంట్రీ, ఎగ్జిట్ దారుల గురించి, ఆఫిషల్స్ వచ్చే దారిలో బందోబస్త్, పబ్లిక్ వచ్చే దారిలో క్యూఆర్‌టిల ఏర్పాటు, పబ్లిక్ మీటింగ్ పబ్లిక్ గ్యాలరీలో పోలీస్ సిబ్బంది ఏర్పాటు, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ డైవర్షన్స్, పార్కింగ్ స్థలాలు గురించి, పబ్లిక్ భోజనాలకి సంబంధించిన ఏర్పాటు స్థలం, ఎప్పటి నుండి ఎప్పటి వరకు మీటింగ్ కార్యక్రమం, సమావేశంలో ఏర్పడే ప్రధాన సమస్యలు, వాటిపై ముందస్తు చర్యలపై చర్చించారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఎన్టీపీసీ సీజీఎం చందన్ కుమార్ సమంత, హెచ్ఆర్ హెచ్ఓ బికె సిక్దర్, ఏజిఎం వినోయ్ జోషి, డిజిఎంలు





ప్రవీణ్, కెవి రావు, ఆర్డీఓ బి.గంగయ్య, సిఐఎస్ఎఫ్ డిసి దివికె శాస్త్రి, తహశీల్దార్లు కుమారస్వామి, ఎం.వాసంతి, జ్యోతి, తూము రవీందర్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ టి.రాజలింగు, టిజిపిసిబి ఇఇ బిక్షపతి, ఎఇఇ వీరేష్, సిఐలు ప్రవీణ్ కుమార్, ఇంద్రసేనా రెడ్డి, ప్రసాద్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ఎస్ఐలు ఉదయ్ కుమార్, వెంకట్, సంధ్యారాణి తదితరులున్నారు.

# 45వ డివిజన్‌లో ప్రభుత్వ పథకాల ఎంపిక ప్రక్రియ ఏర్పాటు చేసిన డివిజన్ కార్పొరేటర్



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** 45డివిజన్‌లో ఇంద్రమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను సంపన్న వర్గాల ప్రజలు మునిసిపల్ అధికారులు సమక్షంలో వార్డ్ సభను ఏర్పాటు చేసిన కార్పొరేటర్, కొమ్ము వేణు. శుక్రవారం రోజు జరిగిన కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ పరిధి స్థానిక ,45 డివిజన్ లో తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వార్డ్ సభ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పారదర్శకంగా ఎంపిక ప్రక్రియను పాదరవిష్కరణ నిర్వహించి సభలో ఎంపికైన లబ్ధిదారుల పేర్లను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ ,కొమ్ము వేణు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సంపన్న వర్గాల ప్రజలకు మున్సిపల్ అధికారుల సమక్షంలో ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ నిర్వహించి లబ్ధిదారుల పేర్లను ప్రకటించడం జరిగింది. అలాగే ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డు లేని వారికి కొత్తగా అప్లికేషన్ పెట్టుకోవడం కోసం అవకాశం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ అధికారులతో ఏఈ చంద్రమౌళి వార్డు ఆఫీసర్ అనుష డివిజన్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులుమైనార్టీ జనరల్ సెక్రటరీ గులాబ్ ముస్తఫా ,శ్యామ్ ఆర్ పి ,సాయిదా సాధన .సునీత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి ప్రతి ఒక్కరికి డివిజన్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు కార్పొరేటర్ కొమ్ము వేణు తెలియజేశారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకోని మహిళ మృతి



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూర్ లో గుర్తుతెలియని వాహనం ఢీకొని గౌతమి(30) అనే వివాహిత మహిళ మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... మానకొండూర్ మండలం అన్నారంకు చెందిన రుద్రోజు శ్రీనివాసచారి తన భార్య గౌతమి ఇద్దరు పిల్లలతో కరీంనగర్ నుండి తన ద్విచక్ర వాహనంపై అల్గునూర్ మీదుగా అన్నారం వస్తున్న క్రమంలో అలుగునూర్ లోని లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ వద్ద గుర్తుతెలియని వాహనం డీకోట్టగా కిందపడ్డ గౌతమి తలపై నుండి లారీ వెళ్ళడంతో గౌతమి అక్కడికక్కడేమృతిచెందింది.శ్రీనివాసచారి కాళ్లు చేతులకు దెబ్బలు తగలగా ఇద్దరుపిల్లలుక్షేమంగాఉండడంతో స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మృతురాలి భర్త శ్రీనివాసచారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ వివేక్ తెలిపారు.

# శారీరక, మానసిక శక్తి ఉంటే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారు

## - గురుకుల ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం దేవంపల్లిలోని గురుకుల పాఠశాలలో ఐ. జి. డి . ఎన్జీవో ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్యం కోసం ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.గురుకుల ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం మాట్లాడుతూ.... జంక్ ఫుడ్ లకు పిల్లలు దూరంగా ఉండి కూరగాయలు, పండ్లు ఫలాలను తీసుకోవడంతో కావలసిన పోషకాలు పిల్లలు అంది శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని శారీరక మానసిక శక్తి ఉంటే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. ఎన్జీవో సంస్థ పిల్లలకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం చాలా అభినంద నీయమన్నారు. అనంతరం పిల్లలకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్జీవో ఆర్గనైజేషన్ కరీంనగర్ జిల్లా సమన్వయ అధికారి ఎం లిటిల్, మానకొండూరు మండల ఆర్గనైజర్ ఇ. నవీన్, ఆర్గనైజేషన్ బృందం, దేవంపల్లి గురుకుల సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ కొమురయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రబియా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# రోడ్డు భద్రత మనందరి బాధ్యత

## • రామగుండం ట్రాఫిక్ సిఐ రాజేశ్వర్ రావు





**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని రామగుండం ట్రాఫిక్ సిఐ రాజేశ్వర రావు అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రామగుండం ట్రాఫిక్ సిఐ బి.రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు, ఆర్టీసీ డ్రైవర్లకు, కండక్టర్లకు, బస్టాండ్ ఆవరణలో ఉన్న ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. యూనిఫారం ధరించని ఆటో డ్రైవర్లకు విద్యార్థులచే పుష్పగుచ్ఛాలు అందించారు. అనంతరం గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ నుంచి స్థానిక ప్రధాన చౌరస్తా వరకు విద్యార్థులు, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, ఆటో డ్రైవర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే కుటుంబానికి ఆసరాగా ఉంటారని, వారి జీవితాలకు భరోసా ఉంటుందని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వాహనదారులు మాత్రమే వాహనాలు నడపాలన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, ఎక్కువ శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో విలువైన ప్రాణాలను పోగొట్టు కుంటున్నారన్నారు. కార్లు నడిపే వారు విధిగా సీటు బెల్టు పెట్టుకోవాలని, వాహనాలు నడిపే సమయంలో వాహనాలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని యువత తాత్కాలిక ఆనందం కోసం ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడిరగ్, రాంగ్ రూట్ డ్రైవ్, చేస్తూ విలువైన ప్రాణాలు విడిస్తున్నారని, ప్రమాదాలకు గురై తల్లితండ్రులకు మనో వేదనను మిగిలిస్తున్నారని, తోటి వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రతి సంవత్సరం అవగాహన చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికీ తగ్గడం లేదని, ప్రజలు చైతన్యవంతులై ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు వారికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు హరి శేఖర్, సంతోష్ కుమార్, ఆర్టీఓ అధికారులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల చైతన్యం కోసం అంబేద్కర్ చేసిన ఆలోచన ఎంతో గొప్పది



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో ఈనెల 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కోఆర్డినేటర్ వరుణ్ కుమార్ తెలుగులో ప్రచురించిన రాజ్యాంగ పుస్తకాలను సంఘ నాయకులు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎంఆర్ఓ విజయ్ కుమార్, ఎంపీడీవో విజయ్ కుమార్, సి.ఐ స్వామి, ఎస్ఐ వివేక్ లకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..... రాజ్యాంగంలోని ఆర్టికల్స్ తో పొందే హక్కులు వాటి ప్రతిఫలాలు తెలుగు ప్రజలు ప్రతి ఒక్కరికి తెలియజేయాలనే ఉద్దేశంతో గ్రామాల్లోని ప్రతీ ఇంట్లో ఉండేందుకు రాజ్యాంగాన్ని తెలుగు పుస్తకాల రూపంలో ప్రచురించామని, ప్రజలందరినీ చైతన్య పరిచేందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన ఆలోచన ఎంతో గొప్పదని కొనియాడారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపెల్లి సతీష్, జిల్లా అధ్యక్షుడు జెరిపోతుల మహేందర్, గౌరవ సలహాదారు రెడ్డిగాని రాజు, నాయకులు అల్వాల శంకర్, సముద్రాల లక్ష్మణ్, నగునూరి శ్రీనివాస్, చిరంజీవి, అల్వాల కుమార్, అల్వాల సంపత్, ఏ. అనిల్, చంద్రమౌళి, కవ్వంపెల్లి నాగరాజు, కవ్వంపెల్లి సంపత్, రెడ్డి గాని మొగిలి, కే.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను నటుదాం పచ్చదనాన్ని పెంచుదాం

## - కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్





**కూకట్ పల్లి జనవరి 24 (ది క్రైమ్ న్యూస్):** మొక్కలను నాటి పర్యావరణం రక్షిద్దామని తద్వారా స్వచ్ఛమైన గాలిని పీలుద్దామని కూకట్ పల్లీ సర్కిల్ ఆర్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని ఉషాముళ్ళపూడి ప్రధాన రహదారిలో ఉన్న డివైడర్ పై మొక్కలు నాటుతున్న కార్యక్రమాన్ని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మానవాళి మనుగడకు మొక్కే శ్రీరామ రక్ష అని, సమస్త జీవ కోటికి ప్రాణధారం మొక్కలు అని, అడవుల శాతం పెంచే లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి-వాటిని కాపాడాలని అన్నారు. ఖాళీ స్థలాలు, రోడ్లకు ఇరువైపులా, అన్ని రకాల అనువైన ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. మన భావితరాల బాగుండాలంటే ప్రకృతిని కాపాడి పచ్చదనాన్ని వారికి బహుమతిగా అందించాలని తెలిపారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటడం తో పాటు సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలని తెలిపారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, రవీందర్, యు.బి.డి సూపర్వైజర్ నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పాఠశాలకు స్మార్ట్ టీవీ బహూకరణ



**ధర్మపురి, జనవరి 24, (ది క్రైమ్ న్యూస్):** అంగన్వాడీ పాఠశాలకు దాతలు స్మార్ట్ టీవీ బహూకరణ చేసినట్లు టీచర్ మాధవిలత తెలిపారు. శుక్రవారం ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని న్యూ హరిజన వాడలో గల అంగన్వాడీ కేంద్రానికి కేంద్ర అంగన్వాడి కార్యకర్త టీచర్ జె .మాధవీలత విజ్ఞప్తి మేరకు అంగన్వాడీ కేంద్రానికి ధర్మపురికి చెందిన రాష్ట్ర బిజెపి నాయకుడు దాత దామెర రామ్ సుధాకర్ 25 వేల రూపాయల ఆర్థిక సహకారంతో కొనుగోలు చేసినట్లు వారు తెలిపారు. స్మార్ట్ టీవీని, సిడిపిఓ వాణిశ్రీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగిందని టీచర్ మాధవి లత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ శైలజ, స్టూడెంట్ అడాప్షన్ ప్రోగ్రాం కన్వీనర్ డా. గొల్లపెల్లి గణేశ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కనకతార, ఉపాధ్యాయలు బుగ్గారపు హరీష్, సరిత, ఆయా మల్లమ్మ, విద్యార్థులు పాల్గొనగా ఈ సందర్భంగా స్మార్ట్ టీవీ కొనుగోలుకు సహకరించిన దాతకు పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ గ్రామసభలలో పేర్లు వచ్చిన వారికే ఇవ్వాలి

- కాసులకు కక్కుర్తి పడి పేర్లను మార్చొద్దు
- వచ్చిన పేర్లను తొలగించి మరోసారి తప్పు చేయవద్దు
- యు వై ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్



**భూపాలపల్లి, జనవరి - 24:** భూపాలపల్లి జిల్లాలో ఇందిరమ్మ స్కీములలో భాగంగా కొత్త రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసాకు చెందిన గ్రామ సభలలో చదివిన పేర్లకే ప్రభుత్వ పలాలు అందజేయాలని కామ్రేడ్ భారత ఐక్య యువజన సమైక్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాబు యాదవ్ అన్నారు. సోమవారం మల్హర్ మండలం ఇప్పలపల్లి గ్రామంలో జరిగిన ఇందిరమ్మ గ్రామ సభలో ఎంపిక చేసి చదివిన పేర్లకే స్కీములను వర్తింప చేయాలన్నారు. నిజమైన అర్హులను గుర్తించకుండా అనర్హులను ఎంపిక చేశారని, మళ్లీ అసలైన అర్హుల ఎంపిక పేరుతో లబ్ధిదారుల నుండి ముడుపులు తీసుకొని లిస్టులో పేర్లను మార్చే పనిలో అధికారులు ఉంటారని వాటినే జనవరి 26 రిపబ్లిక్ డే రోజు నాడు అనౌన్స్మెంట్ చేస్తారని ఏ గ్రామంలో నైనా మాట్లాడుకునే మాటలు వినిపిస్తున్నాయి. అలానే అయితే కొత్త పేర్లు పెట్టి మరో తప్పు చేయకూడదని, ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం పైన విపరీతమైన వ్యతిరేకత ఏర్పడిందన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో 9 సంవత్సరాలు లబ్ధిదారులను మభ్యపెట్టి ఓడిపోయే అంతవరకు కూడా పూర్తి చేయలేదన్నారు. అందుకే తెలంగాణ ప్రజల ఉసురు తలిగి కేసీఆర్ ఓడిపోయాడని మండిపడ్డారు. లిస్టులలో వచ్చిన పేర్లను మార్చి మరో తప్పు చేయొద్దన్నారు. ఇలాంటి పొరపాటుకు పాల్పడితే భారత ఐక్య యువజన సమాఖ్య ఆధ్వర్యంలో పోరాటాలకు వెనకాడబోమనితెలిపారు.

# మౌలిక సదుపాయాల కల్పనే ప్రధమ ప్రాధాన్యత

## - కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



**కూకట్ పల్లి జనవరి 24 (ది క్రైమ్ న్యూస్):** మౌలిక సదుపాయాల కల్పనే తన మొదటి ప్రాధాన్యత అని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని సమత నగర్ కాలనీ లో సుమారు 22 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం, కాలనీ వాసులతో కలసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి తో పాటు తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని నార్నె శ్రీనివాసరావు తెలిపారు. ఏ చిన్న సమస్య అయినా తన దృష్టికి వచ్చినా తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే తన ప్రథమ లక్ష్యం అని నార్నె శ్రీనివాసరావు పేర్కొన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్ని వేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూరును ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

## - ఎమ్మెల్యే కవ్వంపల్లి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని డ్రైనేజీ వ్యవస్థను మినీటాంక్ బండ్ పై చేపట్టిన సుందరీకరణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. స్థానిక గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థుల అవసరాలను సమీక్షించిన అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ.. కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారి గుండా డ్రైనేజీలు లేక వర్షపు నీరు రహదారిపైకి చేరి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని,సుడా నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తి చేసి సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని పేర్కొన్నారు. మానకొండూర్ చెరువు కట్టపై మినీ టాంక్ బండ్ సుందరీకరణ పనులు నాసిరకంతో అసంపూర్తిగా చేయడం వల్ల ప్రజాధనం వృథా అయిందని, పనులకు పూర్తి బిల్లులు తీసుకున్న కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు.మానకొండూర్ లో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం నిధులు కేటాయించడమే కాకుండా, చెరువు కట్ట సుందరీకరణకు ప్రత్యేక శ్రద్ధ చూపి మానకొండూరు అభివృద్ధితో పాటు గురుకుల పాఠశాల విద్యార్థుల సౌకర్యం కోసం హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు నరేందర్ రెడ్డి దూరదృష్టికి నిదర్శనమని పేర్కొంటూ నరెందర్ రెడ్డికి అభినందనలు తెలిపారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..... మినీ టాంక్ బండ్ కు కొత్త ఆకర్షణలను జోడించి బతుకమ్మ, వినాయక నిమజ్జనాల కోసం చెరువును మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను తొలగించడం కోసం రూ. 2 లక్షలు కేటాయించామని,





మానకొండూర్‌లో డ్రైనేజీ వ్యవస్థకు రూ.22 లక్షలు మంజూరు చేశామని తెలిపారు.గురుకుల పాఠశాల వద్ద విద్యార్థుల సౌకర్యం కోసం రెండు హైమాస్ లైట్లు ఏర్పాటు చేసి. విద్యార్థులు రాత్రిపూట సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి, పార్టీ జిల్లా నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ఎర్రోళ్ల కవిత ,చలిగంటి సంపత్, ఇర్ఫాన్, కనుకం అశోక్, కోండ్ర సురేశ్, నాగిశెట్టి రాజయ్య,మహేందర్, ఆర్.శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి రక్షణ కవచం రాజ్యాంగం...

## - రాజ్యాంగం అంటే అందరూ తెలుసుకోవాలే - 26న కాటారంలో రాజ్యాంగ స్థూప ఆవిష్కరణ

## - రాజ్యాంగ స్థూప ఆవిష్కరణకు పోలీసులు అనుమతి ఇవ్వాలే - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 24:** దేశానికి రక్షణ కవచం రాజ్యాంగం అని, రాజ్యాంగంలో అందరి హక్కులు పొందపర్చబడి ఉన్నాయని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో కాటారంలో ఏర్పాటు చేయనున్న రాజ్యాంగ స్థూప కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు సందర్భంగా కాటారం ప్రధాన కూడలి అంబేద్కర్ చౌరస్తాలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా జక్కు రాకేష్ సౌజన్యంతో బహుజన సేన ఆధ్వర్యంలో రాజ్యాంగ స్థూప ఆవిష్కరణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. అయితే రాజ్యాంగ స్థూప ఆవిష్కరణకు కాటారం సబ్ డివిజన్ డీఎస్పీని అనుమతి అడిగితే ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ రాజ్యాంగం బుక్కు పట్టుకుని దేశమంతా తిరుగుతున్నారని ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగంలో ఏం ఉందనే విషయం ప్రజలకు తెలియాలనే రాహుల్‌గాంధీ కోరుకుంటూ రాజ్యాంగం




పట్టుకుని దేశమంతా పర్యటిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగ స్థూప ఆవిష్కరణకు అనుమతి ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. రాజ్యాంగం అనుగుణంగానే మంథని ఎమ్మెల్యే మంత్రిగా కొనసాగుతున్నారని, ఈ విషయంపై మంత్రి స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ స్థూప ఆవిష్కరణకు ప్రజాస్వామ్య వాదులు,మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడంతో పాటు రాజ్యంగం గురించి పూర్తిగా తెలుసుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



# ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

## - రాయికంటి శ్రీనివాస్

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలో ఉపాధి పని ప్రదేశాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్ సందర్శించి కూలీల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం రాయికంటి శ్రీనివాస్ మాట్లాడుతూ..... ఉపాధి హామీ పనిలో రోజు కూలి 100 నుండి 160 మాత్రమే పడుతుందని,4 వారాలుగా ఉపాధి కూలీలకు డబ్బులు పెండింగ్లో ఉన్నాయని వెంటనే కూలి డబ్బులు చెల్లించాలన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వము ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతుందని, గత సంవత్సరంలో 4వారాల డబ్బులు ఇప్పటికి రాకపోగా ఈ సంవత్సరంలో కూడా 3,4 నెలలుగా కూలి డబ్బులు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండనకా,వానానక పనిచేసిన రోజు



కూలి 100 నుండి 160 రూపాయలు మించి రావడం లేదని, ఉపాధి కూలీలకు పనిచేసే చోట మెడికల్ కిట్టు, గడ్డపారలు, పార, పనిముట్లు, త్రాగునీరు, కనీస సౌకర్యం కల్పించాలని నిబంధనలో ఉన్నా ఎక్కడ అమలు కావడం లేదన్నారు.బిజెపి ప్రభుత్వం, కావాలనే నిధులు కేటాయించకుండా, ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసే కుట్రలు చేస్తూ పెట్రోల్,డీజిల్ గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు పెంచడంతో వ్యవసాయ, ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కూలీల పెండింగ్ డబ్బులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ కూలీలు మాట్లాడుతూ...... త్రాగునీటి సౌకర్యం లేకపోగా సాయంత్రం వరకు పనిచేయాలని అధికారులు వేధిస్తున్నారని, రోజుకు 8 గంటలు పనిచేసిన కూలి గిట్టిబాటు కావడం లేదని రోజు కూలీ 600లకు పెంచి ఎడాదికి 200 పనిదినాలు కల్పించాలని కోరుతూ ఇప్పటికైనా ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కారం చేయాలని లేదంటే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కోట అభివృద్ధికి నిధులు మంజూరు...



**హుజరాబాద్ జనవరి 24 (ది క్రైమ్ న్యూస్):** సైదాపూర్ మండలంలో సర్వేపేట గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కోటను అభివృద్ధి కొరకు నాలుగు కోట్ల 70 లక్షలు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను దేశిని కోటి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తడక శ్రీకాంత్, మహేందర్, బొంగోని వీరన్న, శ్రీహరి, బుర రమేష్ పాల్గొన్నారు.

# రొంపికుంటలో ముగ్గుల పోటీలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 24:** కమాన్ పూర్ మండలం రొంపి కుంట గ్రామంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ టీచర్ శారదా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా రొంపికుంట గ్రామంలో అంగన్వాడి టీచర్ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు మొక్కలు నాటడం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ వాసంతి , ఎంపీడీవో జి.లలిత చేతుల మీదుగా ముగ్గుల పోటీలో నెగ్గినవారికి బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం హర్షనీయమని పేర్కొన్నారు. ముగ్గుల పోటీలు నిర్వహించి వారిలో నైపుణ్యత బయటికి తీయడం మంచి పరిణామం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రవళిక, కాంగ్రెస్ నాయకుడు కూలర్స్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితుడికి బియ్యం అందజేత



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 24:** అనారోగ్య బాధితుడికి సుందరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బోనాల వెంకటస్వామి బియ్యాన్ని అందజేశారు.కమాన్ పూర్ గ్రామపంచాయతిలో గల న్యూ అంబేద్కర్ నగర్ పరిధిలోని ఆరెల్లి వెంకటేష్, వయసు 45సంవత్సరాలు అనారోగ్యతో బాధపడుతున్న విషయం తెల్సిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి తమ సభ్యులతో కలిసి వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి 25కిలోల బియ్యంతో పాటు ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో కుక్క చంద్రమౌళి, ఆడేపు రాజేష్, జంగపెల్లి లక్ష్మణ్, కల్వల సంతు, చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేఖర్, కన్నూరి నగేష్, కుక్క సతీష్, చిప్పకుర్తి శ్రీనివాస్, కుక్క ప్రసాద్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్ వాడిలో బాలికల దినోత్సవం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 24:** రామగిరి మండలం వెంకట్రావు పల్లె అంగన్ వాడి-1 సెంటర్‌లో శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ పల్లె అనిత మాట్లాడుతూ చిన్నారులకు పౌష్టికాహారం వాళ్ళని సూచించారు. చిన్నపిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. లబ్ధిదారులంతా ప్రతి ఇంటిలో ఒక మొక్క నాటాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ హేమలత పాల్గొన్నారు.

# కరీంనగర్ అంటేనే ధైర్యం, పరాక్రమం

## - ఈ మట్టిలో ఏముందో నాకు తెలియదు....

## - కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ కరీంనగర్ బహిరంగ సభలో చేసిన ప్రసంగ పాఠం....



**కరీంనగర్ టౌన్, జనవరి24(ది క్రైమ్ న్యూస్):** నా ప్రియమైన కరీంనగర్ పౌరులారా, నమస్తే. ఈ రోజు నేను మిమ్మల్ని పలకరించడానికి ఇక్కడికి వచ్చాను. నాకు ఈ అవకాశాన్ని కల్పించిన సంజయ్ బండి కి నా ధన్యవాదాలు. దేశం లోనే తెలంగాణ రాష్ట్రం సుసంపన్నమైన రాష్ట్రం. ఈ భూమి యొక్క ధైర్యవంతుల పుత్రుల సహకారం ప్రశంసనీయం. మీరు చాలా కష్టపడి పని చేసే వ్యక్తులు. కరీంనగర్ అంటేనే ధైర్యం, పరాక్రమం. ఈ మట్టిలో ఏముందో నాకు తెలియదు. సాధారణంగా ప్రజలు చాలా ఉత్సాహంగా ఉంటారు. చాలా నిర్మాణాత్మకమైన అర్థవంతమైన ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు కరీంనగర్ కు చెందిన ప్రియతమ కుమారుడు బండి సంజయ్ కుమార్ ను నేను అభినందిస్తున్నాను. కరీంనగర్ కు చాలా ముఖ్యమైన లక్షణాలు ఉన్నాయని నేను విన్నాను, పవిత్రమైన గోదావరి నది ప్రవహించే నేల ఇది. ఈ భూమి సారవంతమైన పొలాలకు నిలయం. ఇది ఆధ్యాత్మిక భూమి. ఈ భూమి యొక్క సంస్కృతి వారసత్వం పట్ల దేశం గర్విస్తుంది. నేను హర్యానా ముఖ్యమంత్రిగా ఉన్న గత దశాబ్దంలో మనం 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' బంధనంలో ముడిపడి ఉన్నాము. మరియు మీ ఈ నగరాన్ని 'దక్షిణ కాశీ' అని కూడా పిలుస్తారు. కురుక్షేత్రంలోని కర్మభూమి నుండి వేములవాడ రాజన్న మరియు కొండగట్టు అంజన్న పవిత్ర భూమికి రావడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఈరోజు కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ లోని ఐదు డివిజన్లలో ఈరోజు నుండి 2,660 ఇళ్లల్లో 24 గంటల పాటు నిరంతరాయంగా తాగునీటిని సరఫరా అందించడం అనేది ఒక చారిత్రాత్మకమైన విజయం. ఇలాంటి మహత్కార్యాన్ని నా చేతుల మీదుగా ప్రారంభింప చేయడం చాలా సంతోషంగా ఉంది. మన ప్రియతమ ప్రధాని మోడీజీ కలలు కన్న ప్రగతి ఫలాలు ఇలా ఒక్కొక్కటి సాకారం అవుతుండడంతో గర్వకారణంగా ఉంది. ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించే పార్కును ప్రారంభించడం యువతకు క్రీడలకు సౌకర్యాలను కల్పించేందుకు దోహదపడే స్పోర్ట్ కాంప్లెక్స్ ను ప్రారంభించడం విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే డిజిటల్ స్మార్ట్ క్లాస్ లను ప్రారంభించడం నాకు మరిచిపోలేని మంచి అనుభూతిని మిగిల్చింది. దీనికోసం పాటుపడిన నా సహచర మంత్రి, మీ కరీంనగర్ ఎంపీ.. స్థానిక ప్రజా ప్రతినిధులు, మేయర్ కి ప్రత్యేకంగా నా అభినందనలు తెలియజేస్తున్నా.ఒక ఆశయం పుట్టడం వేరు దాన్ని నెరవేర్చడం వేరు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇలా.. ప్రణాళికాయుతమైన అభివృద్ధిని నెరవేర్చడంతోనే ప్రజల నుంచి రాజకీయ నాయకుడికి మనిషి గుర్తింపు లభిస్తుంది. సేవకుడిగా మంచి పేరు అందుతుంది. నగరాల్లో జీవన నాణ్యతను మెరుపరిచేందుకు ప్రియతమ మోడీజీ కృషి చేస్తున్నారు. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మోదీ జీ దేశంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే సంకల్పాన్ని పెట్టుకున్నారు. జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా దేశంలోని 74% గృహాలకు స్వచ్ఛమైన అందుబాటులోకి వచ్చింది. దీనివల్ల దేశవ్యాప్తంగా డయేరియా సంబంధిత మరణాలు మూడు లక్షల తగ్గాయి. సమీప భవిష్యత్తులోనూ ఆ మరణాల సంఖ్య తగ్గిపోతుంది. జల్ జీవన్ మిషన్ కింద దేశవ్యాప్తంగా 12 కోట్ల ఇండ్లకు నల్లా కనెక్షన్లు మంజూరు చేసినం. తెలంగాణలో 38 లక్షల 30 వేల ఇండ్లకు నల్లా కనెక్షన్లు అందించినం. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు అన్ని కుటుంబాలకు నల్లా కనెక్షన్లు ఉన్నాయంటే అది జల్ జీవన్ మిషన్ వల్లే. కానీ కొందరు మిషన్ భగీరథ పేరుతో మా ఘనతేనని బీఆర్ఎస్ ప్రచారం చేసుకుంది. "హర్ ఘర్ నల్ సే జల్ " పథకం కింద 2023 సంవత్సరంలోనే దేశవ్యాప్తంగా మూడు కోట్ల కనెక్షన్ ఇచ్చాం. మరో నాలుగేళ్ళల్లో దేశంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీటిని కుళాయి ద్వారా అందించడమే మా కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. పెరుగుతున్న జనాభా ప్రజావసరాల దృష్ట్యా నేను నీటి నాణ్యత పెరగాల్సిన అవసరం ఉంది. ఈరోజు కరీంనగర్ కార్పొరేషన్ లో పైలెట్ ప్రాజెక్టు కింద ఐదు డివిజన్లో 4,055 ఇళ్లకు 24 గంటల పాటు తాగునీటిని అందించాలనే ఆశయం నెరవేరడానికి అంకురార్పణ చేయడం ఆనందంగా ఉంది. ఈరోజు ప్రారంభంలో భాగంగా 2,200 ఇళ్లకు 24 గంటల పాటు తాగునీటిని ప్రారంభించాం. మిగతావి త్వరలో అందుబాటులోకి వస్తాయి. రూ.18 కోట్ల వ్యయంతో ఇలా ప్రజలకు మేలు చేయడం సంతోషదాయకం. దేశంలో ఇలా ఎక్కువ ఇళ్లకు 365 రోజులపాటు తాగునీటిని అందించిన కరీంనగర్ కార్పొరేషన్ కు దక్కుతుంది. గతంలోనూ చండీగఢ్ లోని మణిమజ్రా 24/7 గంటలపాటు తాగునీటిని ప్రియతమ హోం శాఖ మంత్రి అమిత్ షా గారు ప్రారంభించారు. కర్ణాటక రాష్ట్రంలోని మూడు పట్టణాల్లో ను పైలెట్ ప్రాజెక్టుగా ఇతర నీటి సరఫరాను అమలు చేయాలని ప్రయత్నాలు జరిగాయి. అందుబాటులో ఉన్న నీళ్లను సమృద్ధిగా పక్క ప్రణాళిక ప్రకారం ఉపయోగించుకోవడం అనేది ఒక మంచి పరిణామం. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో నీటి వృధాను అరికట్టడం మన బాధ్యత.దేశవ్యాప్తంగా పలు కార్పొరేషన్లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు స్మార్ట్ సిటీ పథకాన్ని అమలులోకి తీసుకొచ్చాం. చాలా చోట్ల మంచి ప్రయోజనాలు ప్రజలకు దీని ద్వారా అందుతున్నాయి.కరీంనగర్ కార్పొరేషన్ కూడా స్మార్ట్ సిటీ నిధులను సమగ్రంగా వినియోగించుకుని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తుంది. మిగతా పట్టణాలతో పోలిస్తే కరీంనగర్లో స్మార్ట్ సిటీ పనులు చాలా బాగా జరిగాయి. నేను రోడ్డుపై వస్తున్నప్పుడు చూసాను. రోడ్లు చుట్టుపచ్చదనం బాగుంది. ప్రజలు ఆశించిన బహుళ రకాల ప్రయోజనాల ఫలితాలను అందించడమే స్మార్ట్ సిటీ ఆశయం. అందుకే స్మార్ట్ సిటీ మిషన్ కింద తెలంగాణలోని వరంగల్, కరీంనగర్ నగరాలకు రూ.1,116 కోట్ల నిధులు విడుదల చేసినం. 122 ప్రాజెక్టులకు సంబంధించి రూ.2,733 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నయ్. మిగతా నగరాలకు భిన్నంగా కరీంనగర్ కార్పొరేషన్ దీన్ని ఆచరణలో చూపించింది. స్మార్ట్ సిటీ కింద కరీంనగర్ కు రూ.826 కోట్లు వచ్చాయి. ఇందులో కేంద్రం నుండి రూ.428 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.398 కోట్లు విడుదలయ్యాయి. మిగతా పనులు కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయండి. స్మార్ట్ సిటీ నిధులను గత ప్రభుత్వం దారి మళ్లిస్తే గళమెత్తిన నాయకుడు మీ బండి సంజయ్. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీలో ఈ అంశంపై నిలదీశారు. దారి మళ్లించిన నిధులను వడ్డీతోసహా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఆదేశాలు జారీ చేయించేలా చేసిన ఘనత సంజయ్ దే. ఇయాళ కరీంనగర్ లో కేంద్రం విడుదల చేసిన నిధులన్నీ ఖర్చవుతున్నాయంటే ఆ క్రెడిట్ బండి సంజయ్ కే దక్కుతుంది.అమృత్-1 ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పథకాలను తాగునీటి కోసం కరీంనగర్ కార్పొరేషన్ లో సమగ్రంగా వినియోగించారు. ఫిల్టర్ బెడ్ల నిర్మాణము.. ఓవర్ ట్యాంకుల నిర్మాణం చేపట్టి ప్రతిరోజు తాగునీటిని అందిస్తున్న నగరంగా కరీంనగర్ కు కీర్తిని అందించారు. ఇప్పుడు ఒక అడుగు ముందుకేసి అమృత్-2.0 ద్వారా కూడా మంచి ఫలాలను అందించాలి. వచ్చిన నిధులను మంచిగా వినియోగించండి. నగరంలో కలిసిన విలీన గ్రామాలకు అవసరమైన వ్యవస్థను అభివృద్ధి పరంగా అందించండి.సమీప భవిష్యత్తులో కరీంనగర్ స్మార్ట్ సిటీ దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలవాలి. మా కరీంనగర్ ఎంపీ సొంతూరైన ఈ కార్పొరేషన్ మిగతా పట్టణాలకు పోటీగా అభివృద్ధి విషయంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ నా వంతు సహకారం ఎల్లప్పుడూ బండి సంజయ్ కు, ఈ కరీంనగర్ ఉంటుందని తెలియజేస్తున్నాను. సఫాయిమిత్ర సురక్ష చాలెంజ్ 2022లో కరీంనగర్ కార్పొరేషన్ జాతీయ స్థాయిలో రెండవ స్థానంలో నిలవడం అభినందనీయం. పారిశుద్ధ్య పనులు విషయంలో కార్మికులు కనబరిచే శ్రద్ధకు.. మీరు సరైన భద్రత కల్పించడం మంచి విషయం. సపాయిసురక్ష చాలెంజ్ లో భాగంగా కరీంనగర్ కార్పొరేషన్ కు రాష్ట్రపతి చేతుల మీదుగా రూపాయిలు నాలుగు కోట్ల క్యాష్ ప్రైస్ అందుకున్నందుకు అభినందనలు. కరీంనగర్లో చెత్త చెదరం లేకుండా చూసే విషయంలో ఇక్కడి అధికారులు సిబ్బంది బాగా పనిచేస్తున్నారు. నాకు బాగా గుర్తుంది... కరోనా సమయంలో ఒకేసారి 13 పాజిటివ్ కేసులు ఈ కరీంనగర్ లోనే మొదటిసారి వచ్చాయి. అ సమయంలో మొదటిసారి గెలిసిన అమ్మ ఎంపీ బండి సంజయ్ ఫ్రంట్ లైన్ వారియర్లైన వైద్య సిబ్బందికి అండగా నిలిచి అతనే నేరుగా జిల్లా ఆస్పత్రిని సందర్శించిన వార్తలు నేను చూశాను. అన్నింటికన్నా ముఖ్యంగా కరీంనగర్ కార్పొరేషన్ లో క్వారెంటైన్ విధానాన్ని మొదటిసారి అవలంబించి కరోనాను వ్యాప్తి చెందకుండా అరి కట్టారు. అంతేకాకుండా వ్యాక్సినేషన్ విషయంలోనూ ఇక్కడే మొదటిసారి ఫస్ట్ డోసు అందరికీ పూర్తి చేసి ఆదర్శంగా నిలిచారు. వాటర్ ప్లస్ కార్యక్రమంలో భాగంగా.. కరీంనగర్ కార్పొరేషన్ లో వాడిన నీటిని మళ్లీ యుటిలైజేషన్ చేసే విషయంలో 2023లో మంచి ప్లేస్ కరీంనగర్ కు వచ్చింది. కేంద్ర ప్రభుత్వ పథకాలు అయినా రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అయినా వాటిని.. ప్రభుత్వాలు ఇచ్చే నిధులను సక్రమంగా వినియోగించుకోవడంలో కరీంనగర్ ముందంజలో ఉంది. కరీంనగర్ స్మార్ట్ సిటీ లో భాగంగా కమాండ్ కంట్రోల్ ఆధునికరించారు దీన్ని ద్వారా ప్రజల భద్రతకు మరింత మేలు జరుగుతుంది. స్మార్ట్ క్లాసులో ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన బోధన అందుతుంది. అన్నింటికన్నా ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం వీధి వ్యాపారుల కోసం



పట్టణాల్లో అమలు చేస్తున్న.. పీఎం స్వనిధి పథకం అమలు విషయంలో కరీంనగర్ దేశంలో రెండో స్థానంలో నిలిచింది. ఇక్కడ దాదాపు 12,000 మంది వీధి వ్యాపారుల కు కేంద్ర ప్రభుత్వం నుంచి రుణసహాయం అందుతుంది. పీఎం స్వనిధి కింద దేశవ్యాప్తంగా 67 లక్షల 90 వేల మందికి లబ్ది చేస్తే తెలంగాణలో 4 లక్షల 25 వేల మందికి లబ్ది జరిగింది. పీఎం ముద్ర పేరిట దేశవ్యాప్తంగా రూ.30 లక్షల కోట్ల (కొలెటరాల్ ఫ్రీ లోన్స్) రుణాలను 50 కోట్ల మంది ఖాతాల్లో జమ చేసినం. తెలంగాణలో 73 లక్షల అకౌంట్లలో రూ.73 వేల కోట్లు జమ చేసినం. తెలంగాణ విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నా. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి. ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని మా ప్రభుత్వం గత పదేళ్లలో 10 లక్షల కోట్లకు పైగా నిధులను తెలంగాణ అభివృద్ధి కోసం, ఇక్కడి ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేసింది. పన్నుల రూపేణా రూ.2.3 లక్షల కోట్లు, వివిధ పథకాల కింద రూ. 6.2 లక్షల కోట్లు తెలంగాణకు కేటాయించినం. గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ కింద తెలంగాణకు గత పదేళ్లలో రూ.1 లక్ష కోట్లు కేటాయించినం. ఈ ఆర్థిక (2024-25) సంవత్సరంలోనే గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ రూపంలో రూ.21 వేల 636 కోట్లను కేటాయించేలా బడ్జెట్ అంచనాలను రూపొందించినం. దురదృష్టమేందంటే కేంద్రం కేటాయించిన నిధులను సకాలంలో ఖర్చు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతోంది. యుటిలైజేషన్ సర్టిఫికేట్ (యూసీ) ను సమర్పించడంలో జాప్యం చేయడంవల్ల కేంద్రం రావాల్సిన నిధులు కూడా ఆగిపోతున్నాయి. ఇగ ఖర్చు చేసిన తెలంగాణలో రోడ్ల నిర్మాణం కోసమే రూ.1 లక్షా 20 వేల కోట్లు, వడ్ల కొనుగోళ్ల కోసం రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేసినం. రీజనల్ రింగ్ రోడ్డు కోసం రూ.26 వేల కోట్లు ఖర్చు చేస్తున్నం. తెలంగాణలో రైల్వే లేన్, స్టేషన్ల అభివృద్ధికి గత పదేళ్లలో రూ.32 వేల 946 కోట్లను కేటాయించి రాష్ట్రంలో రైల్వే స్టేషన్ల రూపురేఖలే మారుస్తున్నం. ఈ ఒక్క ఆర్థిక (2024-25) సంవత్సరంలోనే రైల్వే బడ్జెట్ లో తెలంగాణకు రూ.5 వేల 336 కోట్లను కేటాయించినం. ఇక సంక్షేమ పథకాల విషయానికొస్తదేశవ్యాప్తంగా 52 కోట్ల 20 లక్షల మందికి 'జన్ ధన్' పేరిట బ్యాంకు ఖాతాలను ప్రారంభిస్తే.. అందులో తెలంగాణలోని 1 కోటి 20 లక్షల ఖాతాల్లోకి నేరుగా కేంద్రం వివిధ సంక్షేమ పథకాల సబ్సిడీని జమ చేస్తున్నం. అట్లాగే పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన కింద దేశవ్యాప్తంగా 20 కోట్ల మందికి జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తున్నం. తెలంగాణలో 69 లక్షల 80 వేల మంది ఈ పథకంలో కొనసాగుతున్నారు. అట్లాగే పీఎం సురక్షా బీమా యోజన కింద దేశవ్యాప్తంగా 44 కోట్ల 50 లక్షల మంది బీమా పథకంలో చేరితే, తెలంగాణలో 1 కోటి 50 లక్షల మంది కొనసాగుతున్నరు.గరీబ్ కళ్యాణ్ యోజన కింద దేశ వ్యాప్తంగా 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ అందిస్తున్నం. తెలంగాణలో 1 కోటి 91 లక్షల మంది లబ్ది పొందుతున్నారు. ఉచితంగా బియ్యం అందించే పథకాన్ని 2029 వరకు కొనసాగించాలని నిర్ణయించినం. స్వచ్ఛ భారత్ కింద 11 కోట్ల 78 కోట్ల మరుగుదొడ్లు నిర్మించినం. తెలంగాణలో 31 లక్షల 27 వేల టాయిలెట్లు నిర్మించి మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించినం. ఉజ్వల యోజన కింద 10 కోట్ల 33 లక్షల కుటుంబాలకు ఎల్పిజి కనెక్షన్లు అందించినం. తెలంగాణ విషయానికొస్తే... 11 లక్షల 85 వేల కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసి ఆడపడచులకు కట్టెల పొయ్యి బాధ లేకుండా చేసినం.ప్రియతమ ప్రధాని మోదీ రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు... పీఎం కిసాన్ యోజన కింద దేశవ్యాప్తంగా 9 కోట్ల 58 వేల మంది రైతులకు ఏటా రూ.6 వేల ఆర్థిక సాయాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నం. తెలంగాణలో 30 లక్షల 70 వేల మంది రైతులు లబ్ది పొందుతున్నారు. దీనికి ఎరువుల సబ్సిడీకి అదనం. ఎరువుల మీద ఇప్పటి వరకు దాదాపు రూ.30 వేల కోట్ల రూపాయల సబ్సిడీని తెలంగాణ రైతులకు అందించినం. ఒక్కో యూరియా బస్తా మీద రూ. 2,236 లు సబ్సిడీ ఇస్తున్నాం. రామగుండంలో యూరియా పరిశ్రమ ఏర్పాటు చేసి ఎరువుల కొరత అనేది లేకుండా చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదే. రోజ్ గార్ మేళా పేరుతో ఎలాంటి అవినీతికి, జాప్యానికి తావు లేకుండా నిర్ణీత వ్యవధిలో పరీక్షలు నిర్వహించి 9.25 లక్షల మందికి నియామక పత్రాలు అందించిన ఘనత మోదీ ప్రభుత్వానిదే. మరికొద్ది రోజుల్లోనే మోదీగారు హామీ ఇచ్చినట్లు 10 లక్షల మందికి ఉద్యోగ నియమక పత్రాలను అందజేయబోతున్నాం. చివరగా తెలంగాణ ఆడపడచులకు ఒక మాట చెప్పదల్చుకున్నా మోదీగారి పాలనకు ముందు వరకు ఆడపిల్ల పుడితే భారంగా భావించేవారు. పురిట్లోనే చంపేసే దుస్థితి వచ్చింది. మహిళా : పురుష నిష్పత్తితో చాలా తేడా వచ్చింది. ఫలితంగా ప్రతి వెయ్యి మంది పురుషులకు 920 మంది మహిళలే ఉన్న పరిస్థితి నెలకొంది. మోదీగారు వచ్చాక మహిళలకు ఎనలేని ప్రాధాన్యతనిచ్చారు. హర్యానా వేదికగా బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీంతోపాటు మాత్రు వందన యోజన, సుకన్య సమృద్ధి యోజన, మిషన్ ఇంద్రధనస్సు వరకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. అంతేగాదు ఇండ్లు, టాయిలెట్లు, గ్యాస్ కనెక్షన్లు సహా మహిళల పేరుతోనే మంజూరు చేస్తున్నారు. ఫలితంగా ఒకనాడు ఆడపిల్ల అంటే భారమైతే... ఇయాళ అమ్మాయి పుడితే మహాలక్ష్మీలా చూసుకుంటున్నారు. ఈ దేశంలో పార్టీలు, జెండాలు, ఎజెండాలు, కుల, మత బేధాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ సొంత ఇల్లు ఉండాలనేది ప్రియతమ ప్రధాని మోదీ గారి లక్ష్యం. అందుకే గత పదేళ్లలో పీఎం గ్రామీణ ఆవాస్ యోజన కింద 2 కోట్ల 68 లక్షల ఇండ్లు, పీఎం అర్బన్ ఆవాస్ యోజన కింద 90 లక్షల ఇండ్లు కలిపి మొత్తం 3 కోట్ల 58 లక్షల ఇండ్లను నిర్మించినం. రాబోయే ఐదేళ్లలో పీఎం ఆవాస్ యోజన పథకం కింద దేశంలో మరో 3 కోట్ల ఇండ్లను నిర్మించాలని ప్రియతమ ప్రధాని మోదీ గారు నిర్ణయించారు. ఈ ఏడాది కోటి ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందులో తెలంగాణకు రావాల్సిన వాటా కంటే అధికంగా ఇండ్లు మంజూరు చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నా. కరీంనగర్ ప్రజలను తీవ్రంగా వేధిస్తున్న డంప్ యార్డ్ సమస్యను పరిష్కరిస్తాం. అందుకోసం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నా.నేను విద్యుత్ శాఖ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నా. విద్యుత్ గురించి ఎవరూ అడగలేదు. విద్యుత్ మంత్రిగా చెబుతున్నా ఈ రాష్ట్రంలో విద్యుత్ సమస్య రానీయను. ఈ విషయంలో ఏదైనా సాయం కావాలంటే చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం.

# బాలికల సాధికారత కోసం విద్య అత్యంత శక్తివంతమైన సాధనం

## - లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటీనరికాలనీ



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 24:** రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని కస్తూర్బా పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో లయన్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ తరుపున క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్ పాల్గొని ఇటీవల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలోవిజేతగా నిలిచిన తొమ్మిదో తరగతి చదువుతున్న కొలిపాక అక్షయకు బహుమతి అందజేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ మన సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించుకుంటూ బాలురు, బాలికల మధ్య అసమానతలను దూరంచేసేలా ప్రజల్లో బాలికల హక్కులు, విద్య పై అవగాహన చాలా అవసరమని ప్రస్తుత పరిస్థితుల్లో బాలికలు ఎదుర్కొంటున్న ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కోవడానికి చాలా ధైర్యంతో ముందుకు సాగుతూ ఉండాలి. అలాగే అమ్మాయిలకు సాధికారత కల్పించడం అంటే అది ఒక కుటుంబానికి, సమాజానికి దేశానికి శక్తినిస్తుందనీ తెలిపారు. మహిళల సాధికార దిశగా లయన్స్ క్లబ్ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ ఒ మంజుల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి డిగ్రీ అధ్యాపకులను కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి నాగయ్య

## - ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి: పోకల నాగయ్య



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** శుక్రవారం రోజున జాతీయ విద్య దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి లోని గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలోని అధ్యాపకులను కలిసిన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి టీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పోకల నాగయ్య అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ గత 18 సంవత్సరాల నుండి అధ్యాపక ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న వ్యక్తిగా మీలో ఒకడిగా ఎమ్మెల్సీ బరిలో నిలుస్తున్నాని మీ అందరి మద్దతు ఉండాలని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు రాజకీయ అతీతంగా మన సమస్యల పరిష్కారం కోసం పెద్దల సభలో మాట్లాడే అవకాశాన్ని మీరందరూ కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్మెంట్ వెంటనే విడుదలచేయాలని రాష్ట్ర ప్రభుత్వంఉపాధ్యాయఅధ్యాపకసమస్యలపైదృష్టిసారించిఫీజురీఎంబర్స్మెంట్రాకయజమాన్యాలు అధ్యాపకుల జీతాలు చెల్లించలేని స్థితిలో ఉన్నారని ఇటు యజమాన్యాలు ఇటు అధ్యాపకులువిద్యార్థులుచాలాసమస్యల్లోకొట్టుమిట్టుఆడుతున్నారనివెంటనే దీనిపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని టి ఎల్ ఎఫ్ పక్షాన కోరుతున్నారు కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్ రవీందర్ ప్రిన్సిపాల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# చెడిపోయిన బోరింగ్‌ను రిపేర్ చేపిస్తున్న మద్దెల దినేష్

## - వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని 33వ డివిజన్‌లో రెండు బోరింగ్‌లు కార్పొరేషన్ లేదా సింగరేణి యాజమాన్యం ద్వార ఏర్పాటు చేయాలి



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** రామగుండం నగర పాలక సంస్థ లోని 33వ డివిజన్ లో పారశురాం నగర్ లోని బోరింగ్ నీరు రాక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్న తరుణంలో మద్దెల దినేష్ సంబదించిన శాఖ వారికి తెలియచేయడంతో వారు సానుకూలంగా స్పందించి సిబ్బంది వచ్చి బోరింగ్ మరమ్మత్తులు చేయడం జరిగింది అని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతు అసలే రానుంది వేసవి కాలన్ని దృష్టిలో పెట్టుకొని నిటి కొరత ఎక్కువగా ఉంటుందని గోదావరి లో నీరు లేక ఎడారిగా మారిందని కావున రానున్న వేసవి కాలంలో నీటి కొరత చాలా తీవ్రంగా ఉంటుందని ముందు జగ్రత్తగా 33వ డివిజన్ లో రెండు బోరింగ్ లు కార్పొరేషన్ లేదా సింగరేణి యాజమాన్యం ద్వారా ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులు తీర్చాలని మద్దెల దినేష్ నగర పాలక సంస్థ అధికారులను సింగరేణి అధికారులను కోరారు.

# కమలాపూర్ ప్రజా పాలన గ్రామసభలో కౌశిక్ రెడ్డి పై దాడి

## - ప్రభుత్వ పథకాలపై ప్రశ్నించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.
## - కోడి గుడ్లు, టమాటలు, రాళ్లతో కౌశిక్ రెడ్డి పై దాడి
## - కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం జరిగిన ప్రజాపాలన గ్రామసభలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై కోడిగుడ్డు, టమాటాలతో, రాళ్ళతో దాడి జరిగింది. కమలాపూర్ ప్రజాపాలనా కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని, గత ప్రభుత్వం ప్రజలను పట్టించుకోలేదని ఒక్క రేషన్ కార్డు, ఇల్లు ఇవ్వలేదన్నారు. దీనిపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి లేచి ఆరు లక్షల రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ కట్టించింది వాస్తవం కాదాని ప్రశ్నించారు. దీనిపై సభలోని కాంగ్రెస్ శ్రేణులు విమర్శ చేస్తూ కౌశిక్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అధికారిక కార్యక్రమంలో రాజకీయ విమర్శలు చేయొద్దన్న ఎసిపి తిరుమల్ సూచించడంతో, ఎమ్మెల్యే కి కూడా చెప్పాలంటూ కాంగ్రెస్ శ్రేణులు అంటుండగా... ఎమ్మెల్యే స్టేజి దిగి ప్రజల మధ్య కూర్చుని ఎన్ని ఇండ్లు మంజూరు చేశారో చెప్పాలని ఎమ్మెల్యే ఎంపీడీవో అడిగారు. 1440 ఇండ్లకు గాను 259 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు ఎంపీడీవో గుండె బాబు తెలపటంతో లబ్ధిదారులలో ఎంతమందికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తారని ఎమ్మెల్యే తిరిగి ప్రశ్నించడంతో కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యే పైకి టమాటోలు, రాళ్లు విసిరారు. ఏసిపి తిరుమల్ రెండు పార్టీల కార్యకర్తలను నిలువరించారు. అనంతరం అధికారుల విజ్ఞప్తి మేరకు మళ్లీ స్టేజ్ పైకి చేరుకున్న ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇండ్లు కమలాపూర్లో 1440 మంది ఉన్న లిస్టులో కేవలం 20 ఇండ్లు మాత్రమే రానున్నాయని, దరఖాస్తులను కనీసం ఆన్లైన్ చేయలేదని ,కేవలం సర్పంచ్ ఎలక్షన్ల కోసం ప్రభుత్వం ప్రజలను మభ్య పెడుతూ మోసం చేస్తున్నదని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆరోపించారు. దీంతో కౌశిక్ రెడ్డి డౌన్ డౌన్ అని కాంగ్రెస్ శ్రేణులు వారికి ప్రతిగా బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు.
ఈ క్రమంలో స్టేజ్ పై ఉన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై కోడిగుడ్లు విసరగా, విసిరిన కోడిగుడ్డు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రాజ్ కుమార్ ప్యాంట్ పై పడింది.
దీంతో ఎమ్మెల్యే తాను సీఎంకే భయపడనని, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల పైన అసహనం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారిన వాళ్లే లబ్ధి పొందుతున్నారని, ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందట్లేదన్నారు. ఎమ్మెల్యే కాన్వాయ్ షూస్తో



దాడి చివరగా సభ నుంచి బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వాకౌట్ చేస్తున్నానంటూ చెప్పి, కాన్వాయ్ లో వెళు తుండగా సభా ప్రాంగణం దాటుతున్న ఆయన కాన్వాయ్ పై గుర్తు తెలియని వ్యక్తులు షూస్ విసిరారు.

# నేత్ర, శరీర, అవయవ దానాలకు ముందుకు రండి

## - యువతకు సదాశయ పిలుపు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 24:** మరణానంతరం కూడా మానవ శరీరాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోడవరపు లింగమూర్తి, సలహాదారు నూక రమేష్ అన్నారు. శుక్ర వారం రామగుండం-త్రీ డివిజన్ లోని మైన్స్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్లో నేత్ర, శరీర, అవయవ దానాలపై శిక్షణార్థులకు అవగాహన కల్పించారు. మరణానంతరము నేత్రదానం వల్ల అంధులైన వారికి చూపు ప్రసాదించవచ్చని, అవయవ దానం వల్ల మరికొందరికి పునర్జన్మ ప్రసాదించవచ్చని, శరీర దానం వైద్య కళాశాల విద్యార్థుల విద్యాబోధనకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మరణాంతరం శరీరాలను ఖననం చేసినా, దహనం చేసినా ప్రయోజనం ఉండదని కనుక వాటిని సమాజ ప్రయోజనాల కోసం వైద్య కళాశాలలకు ఉపయోగించాలన్నారు. శిక్షణ పొందుతున్న 45 మంది యువ ఉద్యోగులు సదాశయ ఆశయానికి సంసిద్ధత ప్రకటించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు వారికి డోనర్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీటీసీ మేనేజర్ సుజిత్ శ్రీనివాస్, ఓవర్ మెన్లు నాగల్లి సాంబయ్య, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి సమ్మయ్య పాల్గొన్నారు. నేత్ర అవయవ శరీర దానాలకు




ముందుకు వచ్చిన యువకులను వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రవణ్ కుమార్, గౌరవాధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి ,సలహాదారు నూక రమేష్, ప్రచార కార్యదర్శి వాసు లైన్ డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, అభినందించారు.

# ఘనంగా కర్పూరి ఠాకూర్ నాయీ బ్రాహ్మణ 101జయంతి వేడుకలు

## - కాటారంలో నిర్వహించిన నాయి బ్రాహ్మణులు



**కాటారం, జనవరి -24:(ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం కేంద్రంలో నాయి బ్రాహ్మణ సంఘం డివిజన్ అధ్యక్షులు కొయ్యల రాజయ్య ఆధ్వర్యంలో గౌరవ ముఖ్య అతిథులు తెలంగాణ నాయి బ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ గిరి సమ్మయ్య హాజరై మాట్లాడుతూ బీహార్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ ముద్దుబిడ్డ భారతరత్న బీహార్ రాష్ట్రంలో సమాప్తి పూర్ జిల్లా పీతాంజియా గ్రామంలో ఒక నిరుపేద నాయి బ్రాహ్మణ కుటుంబంలో 1924,- జనవరి 24న గోకుల్ ఠాకూర్ - రామ్ దులారి దేవి దంపతులకు జన్మించారు. సామాజిక సమానత్వ సామాజిక న్యాయం కోసం జీవితాంతం కృషి చేశారు. భారత రాజకీయాల్లో ఒక నిశ్శబ్ద సేవలతో చరిత్ర నిలిచిపోయారు.వెనుకబడిన తరగతుల హక్కుల కోసం పోరాటం చేశారు. ఓ బి సి విద్యార్థతలు ఉద్యోగాలలో రిజర్వేషన్ 27 శాతానికి దేశంలోనే తొలిసారి అసెంబ్లీలో తీర్మానం చేశారు. రిజర్వేషన్ కల్పించారు కర్పూరి ఠాగూర్ గారు 1952లో ఎమ్మెల్యేగా 1967లో విద్యాశాఖ మంత్రి కూడా పనిచేశారు. 1970 - 71/ 1977- 79 రెండు పర్యమాలు బీహార్ ముఖ్యమంత్రిగా పని చేశారు. వారి సేవలను సామాజిక సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించారు. దేశంలోనే నాయి బ్రాహ్మణులు ఇద్దరు మాజీ ముఖ్య మంత్రులు కార్పరి ఠాకూర్ కరుణానిధి తమిళనాడు సీఎం స్టాలిన్ గారిని ఆదర్శంగా తీసుకొని నాయి బ్రాహ్మణ హక్కుల కోసం పోరాడాలి నాయి బ్రాహ్మణ ఐక్యత వర్ధిల్లాలి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కాటారం మండలప్రధాన కార్యదర్శి కొలిపాక రమేష్, టౌన్ అధ్యక్షులు కొయ్యల రమేష్, కార్యదర్శి విజయగిరి రాజయ్య, సీనియర్ నాయకులు పందిళ్ళ రాజయ్య, దడిగల శేఖర్, పోలాస మల్లేష్, పసునూటి రవీందర్, మొగిలిచర్ల రాజు దడిగల శ్రీనివాస్, అడ్డూర్ శ్రీకాంత్, చేరాల మొగిలి, పందిళ్ళ నాగరాజ్, అడ్డురి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వర ముక్తేశ్వర ఆలయ ఈవోను సస్పెండ్ చేయాలని కమిషనర్‌కు ఫిర్యాదు

**- ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పీక కిరణ్**



**భూపాలపల్లి,(ది క్రైమ్ న్యూస్) జనవరి - 24:** కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థానంలో పాట చిత్రీకరణలో భాగంగా దేవాదాయశాఖ కమిషనర్ కు ఉత్తర తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పీక కిరణ్ ఫిర్యాదు చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయంలోఈనెల 20వ తేదీ సోమవారం ప్రైవేట్ పాటకు అనుమతినిచ్చి గర్భగుడిలో ఉన్న భక్తులను బయటకు పంపించి తలుపులు బిగించి పాటను చిత్రీకరించిచేంతవరకు భక్తులను లోపలికి రానీయకుండా మనోవేదనకు గురి చేసి, ఆలయ ప్రతిష్టకు భంగం కలిగించిన ఆలయ ఈవోను మరియు సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకోవాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ వరంగల్ వారికి ఫిర్యాదు చేశానని తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 24:-** రామగిరి మండలంలోని ఆదివారం పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ మైదం భారతి - వరప్రసాద్ తల్లి మైదం లలితమ్మ ఇటీవల మృతి చెందగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యకులు రొడ్డ బాపన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీగల సమ్మయ్య, ఎరుకల బాపురావు, వేపచెట్టు రాజేశం, నర్సింగ్ రావు, మైదం బుచ్చయ్య, అట్టే తిరుపతి రెడ్డి, మెండే ఓదెలు, ఎలువక కొమరయ్య,పొన్నం సత్యనారాయణ, రామచందర్, లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ నూతన కార్యవర్గం ఎన్నిక



**ధర్మారం,జనవరి, 24 (ది క్రైమ్ న్యూస్):** ధర్మారం మండలం ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం మండలంలోని స్థానిక గౌతమ బుద్ధ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం, రాష్ట్ర సలహాదారులు మహిమల కేదార్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి లాడే రవి, ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్, పూజ ల్యాబ్ అధినేత పి. రాజేష్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్, కోశాధికారి అల్లం సతీష్ హాజరై కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రం పటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీ గౌరవ సలహాదారులుగా ఎదుల్ల. ప్రభాకర్, సలహాదారులు సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులు జి.కంటేశ్వర్, ప్రధాన కార్యదర్శి ఆర్.ముకుందరావు, కోశాధికారి బి.భూపతి, ఉపాధ్యక్షులు బి.తిరుపతిరావు,సంయుక్త కార్యదర్శి ఎం.మధు, ప్రచార కార్యదర్శి బి.శ్రీధర్ కార్యవర్గ సభ్యులు కె.మల్లేశం బి సంతోష్ ,ఎన్.చిరంజీవి, ఎం ఆంజనేయులు,ఎన్.రాజేందర్ సన్మానం చేశారు. కార్యవర్గ సభ్యులకు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# మాజీ శాసనసభ్యుడు బిరుదు రాజమల్లుకి సుల్తానాబాద్ బిజెపి నాయకులు ఘననివాళి



**సుల్తానాబాద్, జనవరి 24(.ది క్రైమ్ న్యూస్):** భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ అధ్వర్యంలో బీసీ నాయకులు పెద్దపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బిరుదు రాజమల్లు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పిస్తూ... బిరుదు రాజమల్లు కి ఘననివాళి అర్పించిన సుల్తానాబాద్ బిజెపి నాయకులు. ఈ సందర్భముగా బిరుదు రాజమల్లు చేసిన సేవలను జ్ఞాపకం చేసుకొని, ఆర్థికంగా, రాజకీయంగా కష్ట నష్టాలను తట్టుకొని పెద్దపల్లి చరిత్రలో బీసీ నాయకులు పోరాడిన విధానం, తెగింపును సుల్తానాబాద్ కు పేరు ప్రతిష్టలు తీసుకు వచ్చిన తీరును యువకులు భవిష్యత్తు తరాలు ఆదర్శంగా తీసుకొవలని తెలియ జేస్తూ..ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, సుల్తానాబాద్ బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ , ఎనగందుల సతీష్, గజభింకర్ పవన్, చిట్టవేనీ సదయ్య, కందునూరి కుమార్, కొల్లూరి సంతోష్, శేకర్ మాస్టర్, మేండ శంకరయ్య, వేముల శ్రీనివాస్, దేశెట్టి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదు రాజమల్లు కాంస్య విగ్రహా ఆవిష్కరణ...





**సుల్తానాబాద్, జనవరి 24( ది క్రైమ్ న్యూస్ ):** ప్రజాదరణ గల నాయకుడు మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు లేని లోటు తీర్చలేనిది. బడుగు, బలహీన వర్గాల ప్రతినిధిగా గుర్తింపు పొందిన రాజమల్లు ని చిరాస్మరణీయులుగా ప్రజల్లో నిలిపేందుకు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు తన సొంత ఖర్చులతో సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రధాన కూడలి వద్ద స్వర్గీయ బిరుదు రాజమల్లు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు స్వర్గీయ బిరుదు రాజమల్లు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు చౌరస్తాలో బిరుదు రాజమల్లు ని విగ్రహాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో నాయకులతో, కలిసి ఆవిష్కరించిన అనంతరం పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అంతకుముందు సుల్తానాబాద్ పట్టణంలోని మార్కండేయ కాలనీ సమీపంలో రాజమల్లు స్మృతి వనం వద్ద ఆయన కుటుంబ సభ్యులతో నియోజకవర్గ నేతలు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే విజయరమణా రావు అనంతరం స్థానిక సాయిరాం గార్డెన్ లో ఏర్పాటు చేసిన సంతాప వర్ధంతి సభలో నాయకులతో ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు చందుపట్ల రాంరెడ్డి, కోరుకంటి చందర్, కాంగ్రెస్ నాయకులతో బిరుదు కుటుంబ సభ్యులతో కలిసి బిరుదు రాజమల్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే విజయరమణా రావు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నాలుగు సార్లు ఎమ్మెల్యే గా పనిచేస్తే ఎంత ఆదరణ ఉంటుందో ఒక్కసారి మాత్రమే ఎమ్మెల్యేగా ఉన్న రాజమల్లుకు అంత ప్రజాదరణ ఉండటం ఆయన వ్యక్తిత్వానికి అద్దం పడుతుందన్నారు. రాజమల్లు రాజకీయంగా ఎన్నో ఒడిదొడుగులకు గురైనప్పటికీ మొక్కవోని ధైర్యంతో నిలబడి కడదాకా ప్రజల్లో ప్రజల మనిషిగా రాణించాడని ఎమ్మెల్యే గుర్తు చేశారు. తన గెలుపులోను రాజమల్లు కీలక పాత్ర పోషించారని, కానీ కొద్దిరోజులకే ఆయన అకాల మరణం పొందడం తనను ఎంతో బాధించిందన్నారు. ఆయన మన మధ్య లేకున్నా ఆయన ఆలోచనలను అనుసరిస్తామన్నారు. ఆయన కుటుంబానికి రాజకీయంగా తాను, తమ పార్టీ అండగా ఉంటుందన్నారు. చివరిగా నా అన్న బిరుదు రాజమల్లు మరణం మాకు తీరని లోటు అని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. తన తండ్రి విగ్రహాన్ని ఏర్పాటుచేసి ఆవిష్కరించి, తమ కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే విజయరమణ రావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రాజమల్లు, కుమారులు, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ని



ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,మున్సిపల్ కౌన్సిలర్లు,నాయకులు అభిమానులు, నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా పాలకవర్గ ఆత్మీయ వీడ్కోలు అభినందన సభ...

**- దుమ్ముకుంటాను స్వచ్ఛ జమ్మికుంటగా మార్చిన పాలకవర్గం..**








**జమ్మికుంట జనవరి 24 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గ పదవీకాలం ముగుస్తున్నందున వారికి మున్సిపల్ ఛైర్మెన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు, కమిషనర్ మొహమ్మద్ అయాజ్‌ల అధ్యక్షతన పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా పాలకవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రవేశపెట్టిన డంపింగ్ యార్డ్ ప్రహరీ గోడ నిర్మాణానికి 5లక్షలు, పోస్ట్ ఆఫీస్ పక్కనగల వాటర్ ట్యాంక్ ప్రహరీ గోడ, గేట్ కు 2లక్షలు, 2025-26 వార్షిక సంవత్సర ఉద్యోగుల జీతభత్యాలను రెన్యువల్ వంటి 12 అంశాలను పాలకవర్గ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావ, కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి ఎంతగానో పాలకవర్గ సభ్యులు కృషి చేశారని, పది సంవత్సరాల్లో అభివృద్ధి కానీ మున్సిపాలిటైని ఈ పాలకవర్గ హయంలో అభివృద్ధి జరిగిందని వారు తెలిపారు. ఈ పాలకవర్గ అభివృద్ధిలో ఇప్పటికీ ఎప్పటికీ తోడు ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ ఛైర్మెన్. రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటీ, పాలకవర్గ సభ్యులను శాలువాలతో, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు..



**జగిత్యాల( ది క్రైమ్ న్యూస్):** మల్యాల మండలంలోనీ తాటిపల్లీ గ్రామంలో ప్రజాపాలన ప్రత్యేక గ్రామసభ శుక్రవారం రోజున నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీఓ గారు మాట్లాడుతూ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులు అయిన వారి అందరికీ ఈ పథకాలు అందజేయడానికి మరియు అర్హులు అయి ఉండి ఎవరైతే లిస్ట్ లో పేరు లేకుండా ఉన్నా వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రవీణ్, శ్రీనివాస్, మనోజ్, గ్రామ కార్యదర్శి పద్మ, గ్రామ పెద్దలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు భారం కాదు భవితకు సోపానం





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 24:** రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రం-3 లో జాతీయ బాలికల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.జాతీయ బాలికల దినోత్సవంను పురస్కరించుకొని అంగన్వాడి టీచర్ బాధ్రపు లావణ్య ఆధ్వర్యంలో ప్రతి ఒక్క అమ్మాయిని స్కూల్ కి పంపించి ఉన్నతమైన విద్యలో మంచి నైపుణ్యం సాధించాలని అన్నారు. బాలలు ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారంతో నిండిన పదార్థాలను అందిస్తు న్నామన్నారు. జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని అంగన్వాడి కేంద్రం ఆవరణలో లాభోక్తుల చేత వారి పిల్లల పేరుతో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ బాధ్రపు లావణ్య, ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అటవీశాఖ పార్క్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ ..



**జగిత్యాల (ది క్రైమ్ న్యూస్): ప్రతినిధి:** జగిత్యాల అటవీ శాఖ అర్బన్ పార్క్ ను శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్,జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ ఆడువాలా జ్యోతిలతో కలిసి ప్రారంభించారు. జగిత్యాలకు 5కిలోమీటర్ల దూరంలో ఉన్న జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లిలో నెలకొల్పిన అటవీ శాఖ అర్బన్ పార్క్ వాకార్స్ కు,పాఠశాలపిల్లలవినోదానికి ఎంతగానో ఉపయోగ పడుతుందనీ ఎమ్మెల్యేసంజయ్ పేర్కొన్నారు.కార్యక్రమంలోజగిత్యాలఆర్డీఓమధుసూదన్,అటవీశాఖ రేంజ్ ఆఫీసర్ పద్మారావు, కౌన్సిలర్లు తోట మల్లికార్జున్, శ్రీకాంత్ అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన..

**- ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం**



**జగిత్యాల (ది క్రైమ్ న్యూస్):** మల్యాల మండలలోనీ గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం 20 లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మాణా పనులకి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగ ఆనంద రెడ్డి,ఆదిరెడ్డి, రాం లింగారెడ్డి, బత్తిని శ్రీనివాస్, కంచర్ల లక్ష్మణ చారి, సతీష్ రెడ్డి శ్రీకోటి శ్రీకాంత్, తుకుంట్ల రవీందర్ రెడ్డి, సుర సాయి ట్రైటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ఐపీఎస్ పాఠశాల విద్యార్థికి అభినందన



**సుల్తానాబాద్, జనవరి 24( ది క్రైమ్ న్యూస్) :** జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన సుల్తానాబాద్ ఐపిఎస్ పాఠశాల విద్యార్థిని అభినందించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు,ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు. ఇటీవల హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ టేబుల్ టెన్నిస్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు సుల్తానాబాద్ పట్టణంలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఏడవ తరగతి చదువుతున్న ఎం సంప్రీత్ ఎంపికయ్యాడు. ఫిబ్రవరి మధ్యప్రదేశ్ ఇండోర్ లో జరిగే జాతీయస్థాయి పోటీలలో తెలంగాణ నుంచి సంప్రీత్ పాల్గొననున్నాడు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థి, టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు కోడం అజయ్,ప్రధాన కార్యదర్శి బొల్లి సత్యనారాయణ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీని కలవగా ఎమ్మెల్యే విజయ రమణారావు, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు విద్యార్థిని సంప్రీత్ ను అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు పల్ల సురేష్, కోశాధికారి గోపికృష్ణ, సహాయ కార్యదర్శి ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



**ధర్మారం, జనవరి,24 (ది క్రైమ్ న్యూస్):** రోడ్డు ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన బంజేరుపల్లి తండా ఎంప్లాయిస్ అసోషియేషన్ బంజేరుపల్లి తండా వద్ద ఇటీవల జరిగి రోడ్ ప్రమాదంలో మరణించిన నిరుపేదలైన బానోత్ సంతోష్ నాయక్, నున్సావత్ రాజశేఖర్ కుటుంబాలకు బంజేరు పల్లి తండా ఎంప్లాయిస్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ముప్పై వేల రూపాయల సుకన్య సమృద్ధి యోజన బాండు పేపర్లను అందించారు. ఇందులో సంతోష్ నాయక్ పిల్లల పేరిట ఇరవై వేలు, రాజశేఖర్ పిల్లల పేరిట పది వేల పిక్సడ్ బాండు లను అసోషియేషన్ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ ఉపాధ్యక్షులు రాజు నాయక్, రతన్ నాయక్, కోశాధికారి శ్రీనివాస్ రాజునాయక్, రమేష్ నాయక్, స్వామి నాయక్, శంకర్ నాయక్, నిర్మల మరియు కుటుంబ సభ్యులు తండా పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎండు కొబ్బరి ముక్క తింటే ఎన్ని లాభాలో తెలుసా..?



## నరాల సమస్యతో బాధపడే వారికి వరంలాంటిది..!

మన దేశంలో ఎండు కొబ్బరిని అందరి ఇళ్లలో వాడుతుంటారు. పూజ నుండి వంట వరకు అన్నింటిలో కొబ్బరిని ఉపయోగిస్తుంటారు. ఎండు కొబ్బరిని అనేక వంటకాల తయారీలో కూడా వాడుతుంటారు. ఇది తినడానికి చాలా రుచిగా కూడా ఉంటాయి. ఎండు కొబ్బరిని ఉపయోగించడం వల్ల ఆహారం రుచి పెరగడమే కాకుండా, దాని వినియోగం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు. ఎండుకొబ్బరిలో ప్రొటీన్లు, విటమిన్లు, ఐరన్, కాల్షియం, మాంగనీస్, సెలీనియం, కాపర్, ఫాస్పరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి మూలకాలు ఉంటాయి. అంతే కాకుండా ఎండు కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు కూడా ఉన్నాయి. అయితే ఎండు కొబ్బరి తినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. కాబట్టి ఎండు కొబ్బరి వల్ల కలిగే లాభనష్టాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. రుచి కోసం ఎండు కొబ్బరి తినడం వల్ల మనకు అనేక ప్రయోజనాలు లభిస్తుండగా, ఏదైనా తీపి లేదా కూరగాయలలో ఎండు కొబ్బరిని కలుపుకుంటే, దాని రుచి మరింత పెరుగుతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. అనేక ఇతర వ్యాధులు కూడా నయమవుతాయి. ఇందులో ఉండే గుణాలు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా శరీరంలోని కొలెస్ట్రాల్ ను కూడా సులభంగా తగ్గిస్తాయి. కాబట్టి తరచుగా అనారోగ్య సమస్యలతో బాధపడేవారు తప్పకుండా ఎండుకొబ్బరిని ఆహారంలో తీసుకోవాలి. ఎండు కొబ్బరి తినడం వల్ల మన మెదడుకు పదును పెట్టడంతోపాటు జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అదే సమయంలో మన హృదయాన్ని బలపరుస్తుంది. కొబ్బరిని పొడి లేదా తడి రూపంలో తినడం వల్ల మన జుట్టుకు చాలా మేలు జరుగుతుంది. ఎండు కొబ్బరిని తినడం వల్ల మన జుట్టు రాలడం ఆగిపోతుంది. క్రమంగా కొత్త జుట్టు పెరిగేలా చేస్తుంది. పైగా మీ కేశాలు నల్లటి రంగులో నిగనిగలాడుతుంది. అంతేకాదు.. ఎముకలకు కూడా మేలు చేస్తుంది. ఎండు కొబ్బరి తినడం వల్ల మన ఎముకలకు బలం చేకూరడంతో పాటు వాటిలోని పగుళ్ల శబ్దం కూడా ఆగుతుంది. ఎండు కొబ్బరి తినడం తలనొప్పితో బాధపడేవారికి చాలా మేలు చేస్తుంది. ఎండు కొబ్బరి తింటే మన శరీరానికి బలం చేకూరుతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య నుండి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. అందువల్ల, మీరు ఎండు కొబ్బరిని తీసుకుంటే, అది శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచుతుంది. దీని వల్ల రక్తం లేకపోవడం పోతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. అందువల్ల, మీరు ఎండు కొబ్బరిని తీసుకుంటే, అది మీ రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. దీని వల్ల మీరు ఎలాంటి వైరల్ ఇన్ఫెక్షన్లను చాలా వరకు నివారించవచ్చు. ఎండిన కొబ్బరిని తీసుకోవడం గుండెకు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎండు కొబ్బరిని రోజూ తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే, ఎండు కొబ్బరి శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఎండు కొబ్బరిని ఎక్కువ పరిమాణంలో తీసుకోవడం వల్ల బరువు పెరుగుతారు. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు కొబ్బరిని ఎక్కువ మోతాదులో తినకూడదు. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో చాలా పోషకాలు ఉంటాయి. అందువల్ల, మీరు దీనిని తీసుకుంటే, ఇది రొమ్ము క్యాన్సర్ మరియు ప్రోస్టేట్ క్యాన్సర్ కణాలు ఏర్పడకుండా నిరోధించవచ్చు. ఎండు కొబ్బరిని ఎక్కువ పరిమాణంలో తీసుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు వస్తాయి. మీరు దానిని ఎక్కువగా తీసుకుంటే, వాంతులు, కడుపు నొప్పికి కారణం కావచ్చు. ఎండిన కొబ్బరిని అధికంగా తీసుకోవడం మధుమేహ రోగులకు మంచికాదంటున్నారు. ఎందుకంటే కొబ్బరిలో చాలా చక్కెర ఉంటుంది. కాబట్టి దీన్ని తీసుకోవడం వల్ల షుగర్ లెవల్స్ పెరుగుతాయి.




# ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారాన్ని ఎన్ని గంటల తర్వాత తినకూడదు?



బిజీగా ఉన్న నగర జీవితంలో ఆకలితో ఉన్నప్పుడు తాజా ఆహారాన్ని తయారు చేయడం సాధ్యం కాదు. అయితే ఆహారం త్వరగా చెడిపోకుండా ఉండేందుకు, ఎక్కువ సేపు పాడైపోకుండా ఉండేందుకు ఆహారాన్ని తయారు చేసి ఫ్రిజ్‌లో పెట్టే వారు చాలా మందే ఉన్నారు. సమయాన్ని ఆదా చేయడానికి రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేస్తారు. రిఫ్రిజిరేటర్‌లో మిగిలిపోయిన వాటిని నిల్వ చేయడం ఉద్దేశ్యం ఆహారం వృధా కాకుండా నిరోధించడం లేదా సమయాన్ని ఆదా చేయడం. ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారం పాడైపోకుండా కాపాడుతుంది. గడ్డకట్టడం ఉద్దేశ్యం ఏమిటంటే, కూరగాయలు, పండ్లు పాడవకుండా నిరోధించడం ద్వారా ఎక్కువ కాలం తాజాగా ఉంచడం. కానీ అన్ని ఆహారాలు ఎక్కువ కాలం ఉండవు. అందుకే రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన ఆహారం, పండ్లు, కూరగాయలు ఎంత సమయం తర్వాత తినకూడదో తెలుసుకుందాం. రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన వండిన అన్నం 1 రోజులోపు తినాలి. మీరు వండిన ఆహారాన్ని రిఫ్రిజిరేటర్‌లో ఉంచినట్లయితే అది తక్కువ సమయంలో దాని పోషక విలువలను కోల్పోతుంది. అయితే ఆయుర్వేదం ప్రకారం, అన్ని వండిన ఆహారం కేవలం 6 గంటల పాటు పోషకాహారాన్ని అందిస్తుంది. ఆ తర్వాత దానిలోని పోషకాలు కోల్పోతాయి. మీరు గోధుమ రోటీని రిఫ్రిజిరేటర్‌లో ఉంచినట్లయితే, అది రోటీని తయారు చేసిన 12 నుండి 14 గంటలలోపు తినాలి. అలా చేయకపోతే, అందులో ఉన్న పోషకాలు పోతాయి. ఎక్కువసేపు ఫ్రిజ్‌లో ఉంచిన బ్రెడ్‌ను తిన్నట్లయితే మీకు కడుపు నొప్పిని కూడా వస్తుంది మీరు మీ భోజనంలో మిగిలిపోయిన పప్పును చెడిపోకుండా ఉండటానికి మీరు ఫ్రిజ్‌లో ఉంచినట్లయితే, దానిని 2 రోజులలోపు తినండి. రిఫ్రిజిరేటర్‌లో నిల్వ ఉంచిన పప్పును 2 రోజుల తర్వాత తింటే, కడుపులో గ్యాస్ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. చాలా సార్లు మనం ఫ్రిజ్‌లో ఒక వారం పాటు పండ్లు, కూరగాయలను నిల్వ చేస్తాము. అయితే ఎక్కువ కాలం పాటు ఫ్రిజ్‌లో ఉంచిన కూరగాయలు, పండ్లు వాటి పోషక విలువలను కోల్పోతాయి. వాటిని తినడం వల్ల మీకు మంచి కంటే హాని ఎక్కువ. కూరగాయలు, పండ్లు కోయకుండా 3 నుండి 4 రోజులు ఉంచవచ్చు. అంతకంటే ఎక్కువ రోజులు ఉంచకూడదని నిపుణులు సూచిస్తున్నారు. మీరు తరిగిన పండ్లను శీతలీకరించినట్లయితే, అది 6 గంటలలోపు తినాలి. లేకుంటే అది మీ అనారోగ్యానికి కారణమవుతుంది. బియ్యం, పప్పు, రోటీ లేదా రోటీ పిండి వంటి ఏదైనా రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన తర్వాత అన్ని వస్తువులను పూర్తిగా పాత్రతో కప్పి, వండిన ఆహారాన్ని 24 గంటల్లోపు తినాలి.

# కొవ్వే కదా అని లైట్ తీసుకోకండి.. తేడా కొడితే మీ పని అంతేనట.. బీకేర్‌ఫుల్..



కొలెస్ట్రాల్ సమస్య ఇప్పుడు ప్రతీ ఇంట్లో కూడా పట్టిపీడిస్తోంది. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ఈ సమస్యకు ప్రధాన కారణం.. బయటి ఆహారం ఎంత ఎక్కువగా తీసుకుంటే అంత చెడ్డ కొలెస్ట్రాల్ ఉంటుంది. ప్రతీరోజూ వ్యాయామం చేయకపోతే ప్రమాదం ఎక్కువ అవుతుంది. అయితే, మీ జీవక్రియ బాగా ఉంటే, కొలెస్ట్రాల్ స్థాయిల గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కానీ చెడు కొలెస్ట్రాల్ లెవెల్స్ ఒక్కసారిగా పెరిగితే ప్రమాదం కొనితెచ్చున్నట్లే.. చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, అది రక్తనాళాల్లో పేరుకుపోతుంది. దీని వల్ల రక్తనాళాలు ఇరుకుగా మారి రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. ఇది రక్తపోటు, గుండె జబ్బులు ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక కొలెస్ట్రాల్ గుండె జబ్బుల ప్రమాదాన్ని రెట్టింపు చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్ అధిక స్థాయిలు ఏ సమయంలోనైనా గుండె సమస్యలకు దారితీస్తుంది. కానీ చాలా తక్కువ మందికి అధిక కొలెస్ట్రాల్, దాని ప్రభావాల గురించి తెలుసు.. అందుకే గుండెపోటు, పక్షవాతం లాంటి ప్రమాదకర వ్యాధులకు దూరంగా ఉండాలంటే.. కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించుకోవాలి. అధిక కొలెస్ట్రాల్ లక్షణాలు: కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, హృదయ స్పందన రేటు పెరుగుతుంది. కొంచెం గట్టిగా నడిచినా, మెట్లు ఎక్కినా ఊపిరి పీల్చుకునేందుకు ఆయాసంతో ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఇలాంటి సమయంలో చాలా మందికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. కళ్ల కింద ఉబ్బడం కొలెస్ట్రాల్ లక్షణం. కొన్నిసార్లు పసుపు రంగు మచ్చల్లాంటివి కళ్ళపై కనిపిస్తాయి. ఇది హై కొలెస్ట్రాల్ లక్షణం కూడా కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే శరీరంలో రక్త ప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. ఒక్కసారిగా నరాలు మొద్దుబారిపోతాయి. ఆ సమయంలో కాళ్లకు చలనం కూడా అనిపించదు.. ఛాతీ నొప్పి, ఛాతీలో ఒత్తిడి, అసౌకర్యం కొలెస్ట్రాల్ పెరిగిన లక్షణాలు. ధమనులలో కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల అడ్డంకులు ఏర్పడతాయి. దీనివల్ల గుండె జబ్బులు పెరుగుతాయి. కొలెస్ట్రాల్ వల్ల కూడా అధిక రక్తపోటు రావచ్చు. అధిక రక్త కొలెస్ట్రాల్ స్థాయిలు ధమనులపై ఒత్తిడిని కలిగిస్తాయి. దీని కారణంగా, రక్త ప్రసరణ చెదిరిపోతుంది.. రక్తపోటు పెరుగుతుంది. కొలెస్ట్రాల్ వల్ల దృష్టి మసకబారుతుంది. కళ్లు దెబ్బతింటాయి. అందుకే.. ఇలాంటి పరిస్థితిని తెచ్చుకోవద్దంటున్నారు ఆరోగ్య నిపుణులు.. కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకునే మార్గాలు.. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి తినడం, మద్యం త్రాగటం నియంత్రించాలి. వీధి ఆహారాన్ని తరచుగా తినవద్దు. నూనె, కొవ్వు రహిత ఆహారానికి దూరంగా ఉండాలి. కూరగాయలు, ధాన్యాలు, గింజలు, పండ్లు, చేపలు మొదలైన వాటిని ఎక్కువగా తినండి. తినడం, త్రాగడంతో పాటు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. తగినంత నిద్ర పొందండి, ఒత్తిడిని తగ్గించుకోండి. ప్రతి 3 నెలలకు రక్త పరీక్ష చేయడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలను తనిఖీ చేయండి. ఇవన్నీ కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుతాయి..

### ఇంత చిన్న వెల్లుల్లి ఏం చేస్తుందనుకుంటే పొరపాటే..! ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఇలా తింటే..

# ఎన్నో రోగాలకు దివ్యౌషధం..!!

అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగించే ఆహార పదార్థాలలో వెల్లుల్లి ఒకటి. వెల్లుల్లిలో విటమిన్లు సి, కె, ఫోలేట్, మాంగనీస్, సెలీనియం, ఫైబర్, ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, కాపర్, పొటాషియం వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లి రసాన్ని ఉదయాన్నే పరగడుపున తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి రసం తాగితే ఎన్నో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చునని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. జీర్ణ సమస్యలు రాకుండా ఉండాలంటే వెల్లుల్లిని ఆహారంలో చేర్చుకోవడం మంచిది. వెల్లుల్లి రసం తాగడం వల్ల పొట్టలోని ఇన్ఫెక్షన్లు, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు రాకుండా కాపాడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది. ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలకు చెక్ పెడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి రసం తాగడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ కూడా అదుపులో ఉంటుంది. వెల్లుల్లిలోని అల్లిసిన్ దీనికి సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ తో బాధపడేవారు ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ సమయంలో వెల్లుల్లి రసం తాగాలి. ఇది చెడు కొలెస్ట్రాల్‌తో పోరాడి టాక్సిన్స్ ను బయటకు పంపిస్తుంది. వెల్లుల్లి రసం తాగడం వల్ల గుండె ఆరోగ్యానికి మంచిది. రోజూ వెల్లుల్లి రసం తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె సంబంధిత వ్యాధులు దూరం అవుతాయి. ఇవి రక్తపోటును తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. వెల్లుల్లి శ్వాసకోశసమస్యలనుండికూడాఉపశమనంకలిగిస్తుంది.వెల్లుల్లిలోఉండే యాంటీబ్యాక్టీరియల్ భాగాలు దీనికి సహాయపడతాయి. ఉదయాన్నే వెల్లుల్లి రసాన్ని తాగడం వల్ల ఇన్ఫెక్షన్లు, వ్యాధులు దూరం అవుతాయి. ఇమ్యూనిటీ పెరుగుతుంది. వెల్లుల్లి కాలేయ ఆరోగ్యానికి కూడా మంచిది. కాలేయం, మూత్రపిండాలు, రక్తప్రవాహానికి అద్భుతమై డిటాక్స్ ఫైయర్ గా పనిచేస్తుంది. మెదడు పనితీరును రక్షిస్తుంది. జ్ఞాపకశక్తి, దృష్టి మెరుగుపరుస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లిని తినడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్‌ల రిస్క్ తగ్గుతుంది. బరువు తగ్గడానికి వెల్లుల్లి రసాన్ని కూడా ఆహారంలో చేర్చుకోవచ్చు. శరీరంలోని అనవసరమైన క్యాలరీలను కరిగించడంలో ఇవి మేలు చేస్తాయి. వెల్లుల్లి రసం బరువును తగ్గించడంలో సహాయపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఉండే వెల్లుల్లి రసం తాగడం వల్ల మెదడు ఆరోగ్యానికి కూడా మంచిది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లి రసం తాగడం వల్ల చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. చర్మ ఆరోగ్యానికి కూడా వెల్లుల్లి తోడ్పడుతుంది. మొటిమలను, మంటను తగ్గిస్తుంది.



# కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర యూత్ సర్వీస్ డైరెక్టర్




**కాళేశ్వరం జనవరి 24 (ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర యూత్ సర్వీస్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు( ఐఏఎస్) దర్శించుకున్నారు. ముందుగా వారికి అర్చకులు రాజగోపురం వద్ద నుండి మర్యాద పూర్వక స్వాగతం పలికి స్వామివారి అభిషేకం అమ్మవారి ఆలయంలో దర్శనం అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించిన అనంతరం ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న 10 క్వింటాల్లా

# పిడిఎస్ రైస్ పట్టివేత



**మహాదేవపూర్ జనవరి 24 ( ది క్రైమ్ న్యూస్):** మహాదేవపూర్ మండలం కేంద్రం గుండా అక్రమంగా తలిస్తున్న 10 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీన పరుచుకున్నాము అని ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. శిరోంచకు చెందిన జనగం సడవలి మరియు ఎస్డి వకీల్ అనే వ్యక్తులు బొలెరో వాహనంలో అక్రమంగా బియ్యాన్ని తరలిస్తున్న పి డియస్ బియ్యం ను సమాచారం మేరకు మండల కేంద్రంలో తనిఖీలు నిర్వహించి పిడిఎఫ్ బియ్యాన్ని స్వాధీనంచేసుకొనిపోలీస్ స్టేషన్కు తరలించారు. నిందితులపై 6ఏ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు.



# కాంచన 4లో ఆ ఇద్దరు హీరోయిన్లకు ఛాన్స్

హార్రర్ కామెడీ జోనర్ సినిమాలకు దక్షిణాదితోపాటు ఉత్తరాది ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఇదే జోనర్‌లో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న ఫ్రాంఛైజీ కాంచన. టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాఘవా లారెన్స్ కాంపౌండ్ నుంచి ఈ ఫ్రాంఛైజీలో ఇప్పటికే మూడు పార్టులు రాగా.. ఇప్పుడిక కాంచన 4 టైం కూడా వచ్చేసింది. ఈ చిత్రంలో పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయని తెలిసిందే. అంతేకాదు బీటౌన్ డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి కూడా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తుందని మరో అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ విషయాన్ని నిర్మాత మనీశ్ షా ప్రకటించాడు. ఈ చిత్రాన్ని గోల్డ్ మైన్ ఫిలిమ్స్ తెరకెక్కించనుంది. ఈ సినిమాకు సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులను ఫైనల్ చేయాల్సి ఉందని ఇప్పటికే ఓ చిట్‌చాట్‌లో చెప్పాడు మనీశ్ షా. కాంచన 4 జనవరి లేదా ఫిబ్రవరి 2025లో సెట్స్‌పైకి వెళ్లనుందని.. హిందీ, తమిళం, తెలుగు, మలయాళ భాషల్లో తెరకెక్కించబోతున్నామని చెప్పారు. ఈ మూవీ రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో రాబోతుందని ఇన్‌సైడ్ టాక్. కాంచన 4 గురువారం ప్రారంభమైంది. థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత డిజిటల్ విడుదల అవుతుందని మనీష్ షా స్పష్టం చేశారు. హిందీ వెర్షన్ కూడా జాతీయ స్థాయిలో విడుదలవుతుందన్నారు మనీశ్ షా. కాంచన సిరీస్‌కు హిందీలో కూడా మంచి క్రేజ్ ఉంది.




# దేవర -2 కోసం శివకు సెలవిచ్చా

## ఎన్టీఆర్ ఆసక్తికర విషాయాలు వెల్లడి

కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' మంచి విజయం సాధించి అభిమానుల్లో జోష్ నింపింది. ఈ చిత్రాన్ని రెండు పార్టులుగా ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్న విషయం తెలిసిందే. మొదటి భాగం హిట్ కావడంతో రెండో భాగం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తారక్ 'దేవర2' గురించి మాట్లాడారు. 'దేవర' సీక్వెల్ ఎప్పుడొస్తుంది అనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. మొదటి భాగం చిత్రీకరణ సమయంలోనే పార్ట్2లో కొన్ని సన్నివేశాలు షూట్ చేశాం. ఫస్ట్ పార్ట్ మంచి విజయం సాధించడంతో మా బాధ్యత మరింత పెరిగింది. 'దేవర' కంటే దాని సీక్వెల్ ఇంకా బాగుంటుంది. దీన్ని ప్రేక్షకులకు నచ్చేలా తీయడానికి మేం కొంత సమయం తీసుకోవాలను కుంటున్నాం. ఇప్పటికే దీనికి సంబంధించిన కథ కూడా సిద్ధమైంది. దానికి మెరుగులు దిద్దాలి. కొరటాల శివ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. అందుకే ఓ నెలన్నర పాటు విశ్రాంతి తీసుకోమని చెప్పా. ఏమీ ఆలోచించకుండా ఎక్కడికైనా వెళ్లి ఎంజాయ్ చేసి రమ్మన్నాను. ఆ హాలీడేస్ నుంచి వచ్చాక దీని పనులు ప్రారంభిస్తాం' అని చెప్పారు. లాస్ ఏంజెలెస్ తనకు మరో హోంటౌన్ అని ఎన్టీఆర్ చెప్పారు. 'ఆర్ఆర్ఆర్' సినిమా తర్వాత ఆ ప్రాంతం తన మనసుకు దగ్గరైందన్నారు. 'దేవర' విడుదల సమయంలో తాను విదేశాల్లో ఉన్నట్లు చెప్పారు. 24 ఏళ్ల సినీ కెరీర్‌లో తన సినిమా రిలీజ్ రోజు ఇంట్లో లేకుండా ఉండడం మొదటిసారి అని తెలిపారు. ఇక ప్రీ సేల్ బుకింగ్స్‌లోనే రికార్డులు సొంతం చేసుకున్న 'దేవర' విడుదల తర్వాత కూడా అదే జోష్ కొనసాగిస్తోంది.

# దక్షిణాదిలో హీరోయిన్‌లంటే చిన్నచూపే

## కథానాయిక మాళవికా మోహనన్

దక్షిణాది చిత్రసీమలో హీరోలకు ఇచ్చినంత ప్రాధాన్యత నాయికలకు ఇవ్వరని, ఏ విషయంలోనూ పెద్దగా పట్టించుకోరని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది కథానాయిక మాళవికా మోహనన్. ఇటీవల విడుదలైన హిందీ చిత్రం 'యుధ్రా'లో ఈ భామ నటనకు ప్రశంసలు దక్కాయి. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సౌత్ సినిమా ఇండస్ట్రీ గురించి మాట్లాడుతూ 'దక్షిణాదిలో హీరో కేంద్రంగానే సినిమాకు సంబంధించిన అన్ని వ్యవహారాలు జరుగుతాయి. కథానాయికలకు చాలా తక్కువ ప్రాధాన్యతనిస్తారు. సినిమా సక్సెస్ అయితే ఆ క్రెడిట్ మొత్తం హీరోకే ఆపాదిస్తారు. ఒకవేళ పరాజయం పాలైతే అందులో నటించిన హీరోయిన్‌ను అన్‌లక్కీ అని, ఆమె వల్లే సినిమా ఫ్లాప్ అయిందని మాట్లాడతారు' అని చెప్పింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్‌గా మారాయి. తమిళ, మలయాళ, కన్నడ చిత్రాల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ సొగసరి 'రాజా సాబ్' చిత్రంతో తెలుగు చిత్రసీమకు పరిచయమవుతున్నది. ప్రభాస్‌తో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉందని, అభినయానికి ఆస్కారం ఉన్న మంచి పాత్ర ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పింది.



# జాన్వీతో పుష్ప-3లో స్పెషల్ సాంగ్..!

దేవర సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైనా అతిలోక సుందరి శ్రీదేవి కూతురు, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్. అయితే ఈ సినిమా ఆమెకి డ్రీమ్ కాలేకపోయింది. ఆమె పాత్రకు సినిమాలో పెద్ద స్కోప్ లేకపోవడంతో సినీ ప్రేమికులు తీవ్ర నిరాశకు గురయ్యారు. కాగా, ఆమె సొగసు, డాన్సులకు మాత్రం ఫిదా అయిపోయారు. ప్రస్తుతం ఆమె బాలీవుడ్ ప్రాజెక్ట్స్ తో పాటు చరణ్-బుచ్చి బాబు కాంబినేషన్ లో తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాలో నటిస్తున్నారు. ఇదిలా ఉండగానే టాలీవుడ్ కి చెందిన ఓ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జాన్వీపై కన్నేశాడు. ఏమైందని ఆశ్చర్యపోతున్నారా? ఇంతకీ ఏం జరిగిందంటే..సినిమా టికెట్‌లు. సుకుమార్, అల్లు అర్జున్, దేవి శ్రీ ప్రసాద్ ఈ ముగ్గురి కాంబినేషన్ లో పాన్ ఇండియన్ షేక్ చేసిన ఫ్రాంచైజీ 'పుష్ప'. పుష్ప 1 సినిమాలో 'ఊ అంటావా.. ఊఊ అంటావా' అనే స్పెషల్ సాంగ్ తో సమంత ఉర్రూతలూగించా, 'పుష్ప 2'లో శ్రీలీల 'కిస్సిక్'మనిపించింది. ఈ నేపథ్యంలోనే ఓ ఆంగ్ల మీడియా ఛానెల్ 'పుష్ప' మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్ తో మాట్లాడుతూ 'పుష్ప 3'లో స్పెషల్ సాంగ్ ఎవరు చేయనున్నారని ప్రశ్నించాడు. దీనికి దేవి సమాధానమిస్తూ.. " 'పుష్ప 2'లోని కిస్సిక్ పాటలో ఎవరు నటించినా అంతర్జాతీయ స్థాయిలో పాపులర్ అవుతారని మాకు ముందే తెలుసు. శ్రీలీల అద్భుతమైన డ్యాన్సర్ కాబట్టి ఆమెను తీసుకుంటే బాగుంటుందని మేకర్స్‌కు చెప్పాను. ఎంతోమంది అగ్ర కథానాయికలు మొదటిసారి నా కంపోజిషన్‌లోనే ప్రత్యేక గీతాల్లో అలరించారు. పూజా హెగ్డే, సమంత, శ్రీలీల, కాజల్ అగర్వాల్ వీళ్లందరూ అగ్రస్థానంలో ఉన్నప్పుడే ఐటెమ్ సాంగ్‌ల్లో నటించారు. ఇక పుష్ప 3 సినిమాలో ఐటెమ్ సాంగ్‌లో కనిపించేవారి గురించి ఎప్పటి నుంచో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనిపై దర్శక నిర్మాతలు తుది నిర్ణయం తీసుకుంటారు. పాట ఆధారంగా హీరోయిన్‌ను ఎంపిక చేస్తారు. మంచి డ్యాన్సర్లు అయితే బాగుంటుంది.





# షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ది ఫ్యామిలీ మ్యాన్-3

ఓటీటీ ప్రియులకు పరిచయం అక్కర్లేని వెబ్ సిరీస్‌లలో 'ది ఫ్యామిలీ మ్యాన్' ఒకటి. మనోజ్ బాజ్‌పాయ్, ప్రియమణి లీడ్ రోల్‌లో నటించిన ఈ సిరీస్ రెండు భాగాలుగా వచ్చి అమెజాన్ ప్రైమ్‌లో రికార్డులు నమోదు చేసింది. స్పై, థ్రిల్లర్‌గా వచ్చిన ఈ సిరీస్‌ను దర్శకద్వయం రాజ్ డీకే తెరకెక్కించారు. ఈ వెబ్ సిరీస్ షూటింగ్ గత ఏడాది మేలో ప్రారంభమైన విషయం తెలిసిందే. తాజాగా ఈ సిరీస్ షూటింగ్ కంప్లీట్ చేసుకున్నట్లు రాజ్ డీకే ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ మ్యాన్ టీమ్‌తో దిగిన ఫొటోలను పంచుకున్నారు. ఈ ఫొటోలలో సమంత కూడా ఉండడం విశేషం. ఫస్ట్ సీజన్ టెర్రరిజం బ్యాక్‌డ్రాప్‌లో రాగా.. సెకండ్ సీజన్ శ్రీలంక రెబల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చి హిట్ అందుకుంది. ఇక సెకండ్ సీజన్‌లో సమంత లీడ్ రోల్‌లో నటించడం విశేషం. అయితే 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' ఎక్కడైతే పూర్తైందో అక్కడి నుంచే 'ది ఫ్యామిలీ మ్యాన్ 3' మొదలవుతుందని మేకర్స్ తెలిపారు. సీజన్ 3 ఎక్కువగా నార్త్ ఈస్ట్ ఇండియాలో బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్నట్లు ప్రకటించింది. శ్రీకాంత్ తివారీ (మనోజ్ బాజ్‌పాయ్) పిల్లలు పెద్దవాళ్లు అవుతారు. ఆయనకు వయసు పెరిగినా సవాళ్లు వెంటాడుతూనే ఉంటాయి. అయితే ఈ సవాళ్లను శ్రీకాంత్ ఎలా ఎదుర్కొన్నాడనేది తెలియాలంటే సీజన్ 3 వచ్చేవరకు ఆగాల్సిందే.



# ప్రతిదాన్ని చివరిగా భావించే దశలో ఉన్నా : సమంత

తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో స్టార్ నటి సమంత ఒకరు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో వచ్చిన సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్‌తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. ఇప్పుడు మళ్లీ చాలా కాలం తర్వాత బిజీగా మారిపోయారు. వరుస ఈవెంట్స్‌లో పాల్గొంటూ అభిమానులను అలరిస్తున్నారు. అయితే, జీవితంలో ప్రతి దాన్ని చివరిదిగా భావించే దశలో తాను ఉన్నానని సామ్ తాజాగా తెలిపారు. ఈ మేరకు ఓ ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా సామ్ మాట్లాడుతూ.. సాధారణంగా ఉండే సినిమాలను ఎన్నో అంగీకరించొచ్చన్నారు. తాను మాత్రం కచ్చితంగా ప్రేక్షకులపై ప్రభావాన్ని చూపే వాటినే ఎంపిక చేసుకుంటున్నట్లు తెలిపారు. వంద శాతం నమ్మితేనే ఆ పాత్రలను చేస్తానని, లేకపోతే చేయలేనని తెలిపారు. సవాలుగా అనిపించే పాత్రలనే ఎంపిక చేసుకుంటున్నట్లు వెల్లడించారు. రాజ్ అండ్ డీకే ఎక్కువగా సవాలుగా అనిపించే పాత్రలనే రూపొందిస్తున్నారని.. వారితో వర్క్ చేయడం తనకు ఎంతో సంతృప్తిగా ఉంటుందని సామ్ చెప్పుకొచ్చారు. గొప్ప సినిమాలో నటించాననే ఫీల్ రాకపోతే వర్క్ చేయలేనని సామ్ వివరించారు. విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు. ప్రస్తుతం తన కొత్త వెబ్ సిరీస్ %ఋన్ దీత్ముఫ్త్రమ్ఖుఅఒ% వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com